నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
గురువారం 22 జనవరి 2026 పేజీలు 8







# మనోధైర్యంతో 'మొంథా'ను ఎదుర్కోగలిగాం

**విపత్తు సమయంలో అధికార యంత్రాంగం సేవలు భేష్**

**ప్రాణనష్టం జరగకుండా భద్రతా చర్యలు - మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివి**

**తుపాను అనుభవాలను డాక్యుమెంటరీగా రూపొందించిన కలెక్టర్ పి.రాజాబాబు**

**పుస్తకావిష్కరణ, వీడియో వీక్షించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల, బిఎన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: సమన్వయం, సత్వర స్పందనతో ఎలాంటి సమస్యనైనా సమర్థంగా ఎదుర్కోవచ్చని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. మొంథా తుఫాన్ సమయంలో ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం స్పందించిన తీరే దీనికి నిదర్శనమన్నారు. ఈ తుపాను సమయంలో ఎదురైన పరిస్థితులను, వాటిని అధిగమించిన అనుభవాలను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు డాక్యుమెంటేషన్ చేయించారు. మంత్రి స్వామితో పాటు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయకుమార్, నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ బుధవారం ప్రకాశం భవనంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విపత్తులను ఎదుర్కొనేందుకు తన అనుభవంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రస్థాయి నుంచి దిశ నిర్దేశం చేశారన్నారు. రాష్ట్రస్థాయి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించిందని మంత్రి అభినందించారు. ఈ తుఫాన్ సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ఆస్తి నష్టాన్ని కూడా సాధ్యమైనంతవరకు అధికారులు తగ్గించగలిగారని కొనియాడారు.

**పోలీసులు, రెవెన్యూ సమన్వయ సేవలు భేష్: ఎమ్మెల్యే దామచర్ల**



ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పని చేయడం ద్వారా మొంథా తుఫాను ఇబ్బందులను సత్వరమే తొలగించగలిగామని అన్నారు. ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకోవడం

మిగతా 6లో

### ఎర్రగొండపాలెం - త్రిపురాంతకం

# రోడ్డుకు మహర్దశ

**రూ.9 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు**



8 లో...




## 23న వెలిగొండకు మంత్రి నిమ్మల, నెలాఖరుకు సీఎం రాక

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఈనెల 23న ఉదయం 9 గంటలకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించేందుకు జిల్లా పర్యటనకు రానున్నారు. అదే విధంగా ఈనెల చివరి వారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టు పనులను సందర్శించనున్నారు. ఫీడర్ కెనాల్ రిటైనింగ్ వాల్ పనులకు భూమిపూజ చేయనున్న నేపథ్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు ముందస్తు ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు, ఏజెన్సీల ప్రతినిధులకు దిశా, నిర్దేశం చేయనున్నారు.

## కనిగిరి గడ్డపై విజ్ఞాన విప్లవానికి శ్రీకారం

సాంకేతిక విద్యతో పాటు గ్రామీణ యువతకు గ్లోబల్ అవకాశాలు

బల్లిపల్లిలో ట్రిపుల్ ఐటీకి స్థలపరిశీలన చేసిన ట్రిపుల్ ఐటి పాలకమండలి, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



8 లో...

**మహిళలు, బాలికల భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర పోలీసులు రూపొందించిన 'పోలీస్ శక్తి' మొబైల్ యాప్ ప్రజల విశ్వాసాన్ని పొందుతోంది. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క క్లిక్‌తో పోలీస్ సహాయం అందేలా రూపొందించిన ఈ యాప్, నేరాల నివారణలో కీలక ఆయుధంగా మారుతోంది. మహిళలపై నేరాలను అడ్డుకోవడమే లక్ష్యంగా, ఆపద సమయంలో తక్షణమే పోలీసు సహాయం అందించే విధంగా ఈ యాప్ మహిళలకు రక్షణ కవచంగా మారుతోంది. ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టిన ప్రతి మహిళకు భద్రతపై నమ్మకం కలిగించేలా ఈ యాప్ రూపొందించబడింది.**

# మహిళలకు 'శక్తి' కవచం

- మహిళలకు రక్షణగా పోలీస్ శక్తి యాప్
- ఆపదలో మహిళల పిలుపుపై పోలీస్ స్పందన
- డిజిటల్ కవచంతో వేధింపులకు బ్రేక్
- టెక్నాలజీతో భద్రతకు, నమ్మకానికి నిలువెత్తు సాక్ష్యం

సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో మహిళల భద్రత ప్రధాన సవాలుగా మారిన నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ పోలీసులు తీసుకొచ్చిన 'పోలీస్ శక్తి' యాప్ సమాజానికి భరోసా కలిగిస్తోంది. ఎక్కడైనా, ఎప్పుడైనా ప్రమాదం పొంచి ఉన్నప్పుడు యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. అదే సమయంలో బాధితురాలి లొకేషన్‌ను ట్రాక్ చేసి, వెంటనే సహాయక చర్యలు ప్రారంభించేలా ఈ యాప్‌ను డిజైన్ చేశారు. ఈ యాప్ ద్వారా కేవలం అత్యవసర సహాయమే కాకుండా, మిస్సింగ్ కేసులు, ఈవ్ టీజింగ్, డొమెస్టిక్ వైలెన్స్ వంటి అంశాలపై కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందిస్తూ, బాధితులకు న్యాయం అందేలా చర్యలు చేపడుతున్నారు. ప్రత్యేకంగా రాత్రి ప్రయాణాలు

మిగతా 6లో



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# ఉచిత గర్భాశయ క్యాన్సర్ టీకా శిబిరం



రేపల్లె, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ 1237 బాలికలకు ఉచిత గర్భాశయ క్యాన్సర్ రక్షణ టీకా శిబిరం మహిళా ఆరోగ్య సంరక్షణ లక్ష్యంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకా శిబిరం నిర్వహించడం బాలికలకు ఎంతో ఉపయోగమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఎంసీపీ హాలులో రేపల్లె రోటరీ సంస్థ రెడ్ క్రాస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ జిల్లా 3011, రోటరీ జిల్లా 3150, ఇన్నర్ వీల్ 315, వారి సహకారంతో ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరం నిర్వహించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుండి విస్తృత స్పందన లభించింది. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రోటరీ సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని వారు ప్రశంసించారు.రాష్ట్ర వ్యాప్తంగా 9 నుంచి 14 ఏళ్ల వయస్సు గల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలను ఉచితంగా అందజేయడం ఈ శిబిరంలో ప్రధాన కార్యకలాపంగా నిలిచిందన్నారు. 1237 మంది బాలికలు వ్యాక్సినేషన్ వేయించుకొని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రేపల్లె రెడ్ క్రాస్ కార్యదర్శి డాక్టర్ వసంతం వీర రాఘవయ్య అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ఐఎంఏ రేపల్లె శాఖ అధ్యక్షులు డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్, జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు రాజు, రోటరీ అధ్యక్షుడు జీవన్ శ్రీనివాస్, రోటరీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ చైర్మన్ ఎం ఎం సక్సేనా, కార్యదర్శి రామకృష్ణ, రోటరీ సభ్యులు బాపారావు, సాయీశ్వర రావు, రాఘవేంద్ర రావు, చెన్ను సాయిబాబు, కిషోర్, ఎంసీపీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, డాక్టర్ లీలా కృష్ణ కుమారి, డాక్టర్ వేజెండ్ల రామకృష్ణ, డాక్టర్ ముమ్మలనేని రమేష్, డాక్టర్ వేజెండ్ల పూర్ణానంద, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పృథ్వీ గణేష్,సాయి ప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త సమాజ సేవకులు దందుప్రోలు పిచ్చియ్య, రెడ్ క్రాస్ ప్రతినిధులు గురు ప్రసాద్, కరీముల్లా, వాసు, తదితరులు పాల్గొన్నారు.





## బగళాముఖి ఆలయానికి పుష్పగిరి పీఠాధిపతులు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయానికి పుష్పగిరి పీఠాధిపతులు అభినవోద్దండ విద్యాశంకర భారతి మహా స్వామి వారు శ్రీ అమ్మవారి ఆలయానికి తమ పరివారంతో విచ్చేయగా ఆలయ పూజారులుపూర్ణ కుంభముతో స్వాగతము పలికి ఆలయ ప్రదక్షిణం గావించి స్వామివారి చేత శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు అను గ్రహ భాషణం చేస్తూ ఈ ఆలయంలో ప్రస్తుతం జరుగుతున్న శ్రీ రాజశ్యామల నవరాత్రములలో శ్రీ అమ్మవారి దర్శనం చేసుకోవడం చాలా ఆనందదాయకమని రాజశ్యామల అనగానే రాజ్యు పాలకులకు సుభిక్షాన్ని అందించే దేవతగా అభివర్ణించారు. ఆ దేవత అనుగ్రహంతో రాష్ట్రములో, దేశములో పరిపాలకులు సుభిక్షమంతమైన పరిపాలన అందిస్తారని తద్వారా సకల జనులు సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని, అటువంటి దేవతా ఉత్సవాలు ఈ ఆలయంలో జరగడం అభినందనీయమని అనుగ్రహించారు.ఈ సందర్భంగా దేవస్థానం తరపున నూతన వస్త్రములు అమ్మవారి శేష వస్త్రము చిత్రపటంతో స్వామివారిని ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి ఆలయ ఈవో జి నరసింహమూర్తి సత్కరించారు. స్వామి వారు కూడా వారి మఠం తరపున దేవస్థానం ఈవో, ఆలయ పూజారులను దుశ్శాలువాతో సత్కరించారు.



## విశ్వబ్రాహ్మణ జాతిపిత గానాల రామమూర్తి జయంతి

చీరాల, మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణ జాతిపిత బ్రహ్మశ్రీ పండిత కీ.శే. గానాల రామమూర్తి ఆచార్యుల134వ జయంతిని పురస్కరించుకుని చీరాల పట్టణంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, గానాల రామమూర్తి ఆచార్యులు విశ్వబ్రాహ్మణ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచి, జాతి అభ్యున్నతికి చేసిన సేవలు సదా స్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

కురిచేడు, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యుల విలువలు పైన శ్రీ వాసవి మాత అమ్మవారు ఆత్మర్పణ దినోత్సవంను మంగళవారం ఎంతో కనులు పండగ కురిచేడు మండల ఆర్యవైశ్య అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఉదయాన్నే ఆలయ మూలవిరాట్ విగ్రహానికి అభిషేకాలు ప్రత్యేక పూజలు సుప్రభాత సేవలు ఆలయ పూజారి నారాయణ వెంకటేశ్వర శర్మచే నిర్వహించబడినవి. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆర్యవైశ్య మహిళా మండలిచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వహించబడినవి. అనంతరం సామూహికంగా అమ్మవారికి కలిశాలతో జలం తీసుకొచ్చి అభిషేకాలు నిర్వహించారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని నగరోత్సవం చేస్తూ వీధుల వెంట భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి 8:30 అమ్మవారి ఉత్సవ విగ్రహం అగ్నిగుండ ప్రవేశం చేసినారు. అనంతరం ఆలయ పూజారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారి ఆత్మ దినోత్సవం రోజున ఆర్యవైశ్యులందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారని ఆయన తెలిపారు.

## తర్లుపాడులో రైళ్ల హాల్టింగ్‌ను పునరుద్ధరించాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మార్కాపురం రైల్వే స్టేషన్‌ను సందర్శించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌శ్రీవాత్సవను, తర్లుపాడు మండల కేంద్రానికి చెందిన పలువురు ప్రముఖులు మరియు ప్రజలు కలిసి వినతిపత్రం అందజేశారు. కరోనాకు ముందు తర్లుపాడు స్టేషన్‌లో ఆగిన పలు రైళ్లను ప్రస్తుతం నిలపకపోవడంతో తాము పడుతున్న ఇబ్బందులను ఆయనదృష్టికి తీసుకెళ్లారు. కరోనాకు ముందు తర్లుపాడులో ఆగే17226, 17225, 17228, 17261, 17262 నెంబర్లు గల రైళ్లను తిరిగి ఇక్కడ ఆపాలని కోరారు. గుంటూరు, నంద్యాల ప్రాంతాలకు వెళ్లేప్రయాణికులకు తర్లుపాడు కీలకమైన స్టేషన్. ఉదయం పూట రైలు మిస్ అయితే, మళ్లీ 20 గంటల వరకు వేరే రైలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తిరుపతి వెళ్లే రైళ్లను కూడా తర్లుపాడులో ఆగేలా చర్యలు తీసుకోవాలనివిన్నవించారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల కమిషన్ ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ వలి, వెలుగు కాశీరావు, షేక్ అఫ్రోజ్, షేక్ బాషా, వెన్నా రాజారాం రెడ్డి, షేక్ ఖాసీంవలి, షేక్ శిలార్, రొద్ద వెలుగొండయ్య, పఠాన్, కరీముల్లా, వెలుగు రమేష్, కొండెబోయిన వర్ధన్, గంజరపల్లి మహేష్, కొండెబోయిన సునీల్, గుంటూ మోషే, గాలి నెమలి రెడ్డి, వెలుగు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కారం చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే జి.ఎంకు వినతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: దక్షిణ మధ్య రైల్వే జోనల్ జనరల్ మేనేజర్ (జీఎం) శ్రీవాస్తవ సంజయ్ కుమార్ బుధవారం గిద్దలూరు రైల్వే స్టేషన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి కూటమి నాయకులతో కలిసి రైల్వే జీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. గిద్దలూరు నియోజకవర్గ రైల్వే ప్రయాణికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, స్టేషన్ ఆధునీకరణపై ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి రూపొందించిన సమగ్ర వినతిపత్రాన్ని (రిప్రెసెంటేషన్) ఈ సందర్భంగా ఆయన జీఎంకు అందజేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌కు గిద్దలూరులో స్టాపింగ్ ఇవ్వాలని కోరారు. అదే విధంగా రేణిగుంట – నంద్యాల రైలును గిద్దలూరు వరకు, అలాగే తెనాలి – మార్కాపూర్ రైలును గిద్దలూరు/నంద్యాల వరకు పొడిగించ చాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, బీజేపీ నాయకులు జేవీ నారాయణ, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జడ్పీ పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం లోని గొరకాయ పాలెం జిల్లాప రిషత్ ఉన్నత పాఠశాలకు రూ.6,000/- విలువ చేసే మైక్ సెట్‌ను పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్టు పక్షాన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి బుధవారం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప విద్యాశాఖాధికారి జి.గంగాధర్ రావు మాట్లాడుతూ, తమ సొంత ఊరి పాఠశాలకే కాకుండా అద్దంకి, దర్శి నియోజకవర్గాల పరిధిలోని అనేక పాఠశాలల విద్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కోసం పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తమ పెన్షన్ నిధులలోని అధిక భాగాన్ని ఖర్చు చేస్తూ సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్కవరపు సుజాత, ఉపాధ్యాయులు బి.చంద్రశేఖర్, జి.సునీత, టి.శారద, పి.యల్.కామేశ్వరి, ఇ.సుధాకర్, షేక్.రహీమ్, యమ్.శ్రీనివాసరావు పాల్గొని ట్రస్టు సేవలను అభినందించారు.



## అరవపల్లి దేవస్థాన హుండీ లెక్కింపు

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం అరవపల్లి గ్రామంలో వేంచేసియున్న బాలకోటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు గల హుండీని బుధవారం ఇన్స్పెక్టర్ కుమార్ బాబు సమక్షంలో తెరిచారు. ఈ హుండీ ఓపెనింగ్ నకు ధర్మకర్తలు కొమ్మూరు సత్యనారాయణ, బొందలపాటి మల్లికార్జున రావు, కార్యనిర్వాహణాధికారి దీవి వెంకట స్థాపాచార్యులు,స్వామి వారి పాద సేవకులు చావలి రమేష్ బాబు, గ్రామ పెద్దలు పడమటి మురళి, గ్రామ పెద్దలు సమక్షంలో హుండీ లెక్కింపు గత సంవత్సరం 69, 883 రూపాయలు ఆదాయం రాగా ఈ సంవత్సరం 93 రెండు వందల తొంబై తొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చింది గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 23,416 రూపా యలు ఆదాయం పెరిగినట్లు ఈవో అప్పలాచార్యులు తెలిపారు.

## ఎస్సై లక్ష్మీప్రసాద్ గుండెపోటుతో మృతి



కురిచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కురిచేడుకు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీప్రసాద్ (60) మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. 1989లో ప్రకాశం జిల్లాలో కానిస్టేబుల్‌గా విధులు చేపట్టారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో ఆయన విధులు నిర్వహించి సబ్ ఇన్స్పెక్టర్ పదోన్నతి పొంది పల్నాడు జిల్లాలో క్రైమ్ డిపార్ట్మెంట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం కూడా విధులు నిర్వహించి తిరిగి రాత్రి పల్నాడు జిల్లా నుండి కురిచేడు గ్రామానికి రైల్లో ప్రయాణిస్తుండగా వినుకొండ సమీపంలో గుండెలో అసౌకర్యంగా ఉండటంతో వెంటనే బంధుమిత్రులకు ఫోన్ ద్వారా సమాచారం చెప్పినారు. వారు వినుకొండ రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. వినుకొండ రైల్వే స్టేషన్ రాగానే ఎస్సై లక్ష్మీప్రసాద్ స్టేషన్లో దిగి బంధువుల సహాయంతో చికిత్స నిమిత్తం హాస్పిటల్ వెళుతుండగా మార్గమధ్యలో నే కుప్పకూలి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు శోకసముద్రంలో ఉన్నారు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. పోలీస్ శాఖ వారు ఆయన మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనకు ముగ్గురు సంతానం భార్య ఉన్నారు. ముగ్గురు సంతానంలో ఇద్దరు కుమారులు పోలీస్ శాఖలోనే కానిస్టేబుల్‌గా సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కుమార్తె సచివాలయంలో ఉద్యోగినిగా విధులు నిర్వహిస్తుంది. ఏది ఏమైనప్పటికీ అతను ఆకస్మిక మృతి కుర్చేడు మండల ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది.

# పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## ఒఎంసి సిబ్బందికి కమిషనర్ ఆదేశాలు



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఆర్థిక సంవత్సరం మరో రెండు మాసాలలో ముగుస్తున్నందున సిబ్బంది అంతా పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వ రరావు సిబ్బందిని ఆదేశించారు. కార్పొరేషన్, సచివాల యాల సిబ్బందితో బుధవారం కార్పొరేషన్ కార్యాల యంలో సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో రెండు నెలలు మాత్రమే సమయం ఉందని చెప్పారు. కార్పొరేషన్‌కు రావాల్సిన ఆస్థి, నీటి పన్నులను వందశాతం వసూలు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి, రెవిన్యూ అధికారి విజయ బాస్కర్ బాబు, శానిటరి సూపర్ వైజర్ ఎన్ పిచ్చయ్య, ట్యాప్ ఇన్స్‌పెక్టర్ కె నరసింహారావు, ఆర్‌ఐలు, ఎఈలు, సచివాలయాల సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఒంగోలులో లాడ్జిలపై పోలీసుల కొరడా

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం- 26 జంటలకు డీఎస్పీ కౌన్సిలింగ్

**జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ లక్ష్యంగా ఒంగోలు పట్టణంలో లాడ్జీలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో ఒంగోలు టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ తనిఖీల సందర్భంగా పట్టణ పరిధిలోని వివిధ లాడ్జీలను పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేయగా, మొత్తం 26 జంటలను గుర్తించారు. ఒంగోలు డీఎస్పీ స్వయంగా వారితో మాట్లాడి వ్యక్తిగతంగా కౌన్సిలింగ్ నిర్వహించారు.**



సూర్యప్రతినిధి, ఒంగోలు

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు కళ్లెం వేసే దిశగా పట్టణంలో లాడ్జీలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణ లో చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్ పట్టణంలో చర్చనీయాం శంగా మారింది. ఒంగోలు టౌన్ పరిధిలోని పలు లాడ్జీలను లక్ష్యంగా చేసుకుని ఈ తనిఖీలు ఆకస్మికంగా చేపట్టారు. ఈ తనిఖీల్లో ఒంగోలు టౌన్ పోలీస్ అధికా రులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందస్తు సమాచారం లీక్ కాకుండా గోప్యంగా ఈ డ్రైవ్‌ను అమలు చేసినట్లు పోలీసులు తెలిపారు. లాడ్జిల్లో జరుగు తున్న అనుమానాస్పద కార్యకలాపాలపై ఇటీవల పోలీ సులకు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ తనిఖీలకు శ్రీకారం చుట్టారు. ప్రత్యేక డ్రైవ్ సందర్భంగా లాడ్జిల్లో వివరాలు, రిజిస్టర్లు, గుర్తింపు పత్రాలను పోలీసులు పరిశీలించారు. చట్ట నిబంధనలకు విరుద్ధంగా వ్యవహ రిస్తున్న అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ తనిఖీల్లో వివిధ లాడ్జీల్లో మొత్తం 26 జంటలను పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకో కుండా, పరిస్థితుల తీవ్రతను బట్టి కౌన్సిలింగ్ మార్గాన్ని ఎంచుకున్నారు. ఒంగోలు డీఎస్పీ స్వయంగా మాట్లాడి పరిస్థితిని వివరంగా తెలుసుకున్నారు. వ్యక్తిగతంగా కౌన్సెలింగ్ నిర్వహించి, చట్ట పరిమితులు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఇటువంటి చర్యలు సమాజంలో అపో హలు, సమస్యలకు దారి తీస్తాయని డీఎస్పీ హెచ్చ రించారు. గుర్తింపు పత్రాలు లేకుండా గదులు కేటాయిస్తే నిర్వాహకులకూ నోటీసులు తప్పవని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు సమాచారం అందించాలని లేదా సమీప పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

# వక్ఫ్‌బోర్డు భూముల్లో అక్రమ కట్టడాల కూల్చివేత





పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మర్రిపూడి అడ్డరోడ్డు వద్ద వక్ఫ్ బోర్డుకు చెందిన భూముల్లో వెలసిన అక్రమ నిర్మాణాలను అధికారులు బుధవారం భారీ పోలీస్ బందోబస్తు మధ్య తొలగించారు. ఈ సంద ర్భంగా స్థానికులకు, అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఘటనా స్థలంలో ఉద్రిక్తత నెలకొంది. మర్రిపూడి అడ్డరోడ్డు సమీపంలో ఉన్న వక్ఫ్ బోర్డు స్థలాలను కొందరు వ్యక్తులు గతంలో ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. అప్పట్లోనే స్పందిం చిన అధికారులు ఆ కట్టడాలను కూల్చివేసి భూమిని స్వాధీనం చేసుకున్నారు. అయితే, గత కొన్ని రోజులుగా సదరు స్థలాల్లో మళ్లీ అక్రమంగా కట్టడాలు నిర్మిస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, పోలీసుల సహకారంతో రంగంలోకి దిగారు. జేసీబీల సహాయంతో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసే ప్రక్రియను ప్రారం భించారు. కూల్చివేతలను అడ్డుకునేందుకు స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికారుల చర్యను వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. అయితే, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమణలను ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. ప్రభుత్వ లేదా వక్ఫ్ బోర్డు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఆక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇటువంటి ఆక్రమిత స్థలాల్లో కట్టడాలు నిర్మించి నష్టపోవద్దని సూచించారు.



## ఎమ్మెల్యేకు జ్ఞాపిక బహుకరణ

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పుట్టిన రోజు సందర్భంగా స్థానిక 19వ డివిజన్ వెల్డింగ్ వర్కర్స్ వెల్‌ఫేర్ అసోషియేషన్ సభ్యులు ఆయనను కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఆశీర్వాదం, 19వ డివిజన్ టిడిపి అధ్యక్షులు ఇందుర్తి మారుతీరావు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న దోర్నాలలో 'పొలం పిలుస్తుంది'




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న దోర్నాల, చిన్నగుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకలైన ఈ పంట నమోదు, రబీ కాలంలో సాగు చేసిన ప్రతి పంటను గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎ డి.పార్వతి, ఏపీ సీ.ఎన్.ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖులు



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మారుతి రావును బుధవారం పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్‌ను సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులు గునుపూడి మధుసూదన్ రావు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డే వేణు లు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిషనర్ ఆధ్వర్యంలో పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చొరవ చూపాలని కోరారు. ఇందుకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరేపల్లి, రామాయపట్నం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి, రామాయపట్నం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. వరి పంట పొలాలను వ్యవసాయాధికారి విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శైలజ, షారుఖ్, రైతులు పాల్గొన్నారు.



## పశుసంరక్షణకు ప్రత్యేక వైద్యశిబిరాలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పశురైతుల ఆర్థిక సంక్షేమానికి అదేవిధంగా పశువుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ఉచిత పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రైతులు పశుసంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని డిజిపేట పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ అన్నారు. బుధవారం మండలంలోని బోయమడుగుల పంచాయతీలో పశుఆరోగ్య ఉచిత వైద్యశిబిరం నిర్వహిం చారు. అనంతరం బోయమడుగుల పంచాయతీ పరిధిలో పశువులకు, జీవాలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి టీకాలు వేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర, టిడిపి నాయకులు కోనంగి వెంకటకొండయ్య, ఆవుల మహాలక్ష్మయ్య, బంకా మాల కొండయ్య, వై.రమణారెడ్డి, యం.వి.రమణయ్య, పశువైద్య సిబ్బంది, పశురైతులు, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై శిక్షణ



బల్లికురవ, మేజర్‌న్యూస్: పొదుపు మహిళల కోసం ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు, ఆ పథకాలను సద్విని యోగం చేసుకోవడం ద్వారా కుటుంబాలకు సమకూరే ఆర్థిక ప్రగతి గురించి బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో పొదుపు మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం రాజారావు మాట్లాడుతూ ప్రధానం గా అనెగ్జార్ 1,2, గురించి ప్రధానంగా వివరించారు. గ్రూప్ సమావేశాలు నిర్వహణ, గ్రూపు పుస్తకాలు, సమావేశాలు, లావాదేవీ, జియో టాగింగ్, ఎఫ్‌ఆర్‌ఎస్ విధానం, బ్యాంక్ రుణాలు, స్త్రీనిధి రుణాల గురించి వివరించారు. అదేవిధంగా మన డబ్బులు మన లెక్కలు యాప్ గురించి వివరించిన అనంతరం సభ్యులందరికీత అందరిచేత యాప్ డౌన్ లోడ్ చేయించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, స్థానిక కార్యాలయ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## దేవరపాలెం హైస్కూలులో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక సందర్శన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: టెన్త్ విద్యార్థులలో పరీక్షల పట్ల ఏకాగ్రతను పెంచడం కోసం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం ఏర్పాటుచేయడం జరిగిందని అడాప్షన్ ఆఫీసర్, చీమకుర్తి మండల పరిషత్ పరిపాలన అధికారి వజ్జా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని దేవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అడాప్షన్ ఆఫీసర్, మండల పరిషత్ పరిపాలన అధికారి, వజ్జా శ్రీనివాసరావు 100రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంను సందర్శించారు. ఈ సందర్భంగా వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులను గుర్తించి ప్రత్యేకశ్రద్ధ పెట్టి చది వించ వలసిందిగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను కోరుతూ పిల్ల లు బాగా చదువుకొని మీ ఊరికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు మంచిపేరు తీసుకురావాల్సిందిగా ఉద్బోధించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# గొట్టిపాటి లక్ష్మి కృషితో చివరి భూములకు సాగునీరు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మోదపల్లి మేజర్ కాలువ పరిధిలో చివరి భూములకు సాగునీరు అందడంతో కంది పంట విరుగ్గాసింది. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి పంటలు ఎందుముఖం పెట్టాయని పెట్టిన పెట్టుబడులు పైసా కాడ రావని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ఎస్పి అధికారులు నీటి సంఘాల కమిటీలతో మాట్లాడి చివరి భూములకు కూడా సాగునీరు అందించారు. సకాలంలో కంది పైరుకు నీరందడంతో ఇగరదీసింది. ఎకరాకు ఏడు గంటల నుండి పదికింటాల వరకు దిగుబడులు వస్తాయని రైతులు ఆనందోత్సాహంతో తెలిపారు. సాగర్ నీటితో కాలువ పరిధిలోని చెరువులను నీటితో నింపటంతో భూగర్భ జలాలు మెండుగా పెరిగాయి. కంది బర్లీ పొగాకు బ్యారన్ పొగాకు సాగు చేసిన రైతులు నీటి తడులు



కట్టడంతో అధిక దిగుబడులు వస్తాయని అన్నదాతలు అంటున్నారు ముండ్లమూరు మండలంతో పాటు అద్దంకి మండలంలోని కుంకుపాడు రాళ్లపల్లి మోదపల్లి గ్రామాలకు కూడా సాగునీరు చేరడంతో రైతులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. పోయినట్టు అయితే తీవ్ర నష్టాలు పాలు అయ్యేవాళ్ళ మని రైతులు తెలిపారు. ముండ్లమూరు మండలంలో మంగళవారం డాక్టర్ లక్ష్మీ పర్యటించారు ఈ సందర్భంగా రైతులు డాక్టర్ లక్ష్మీ దంపతులతో పాటు టిడిపి నాయకులు తమ పొలాల్లో తీసుకెళ్లి పండిన కంది పంటను చూపించి ఆనందం వ్యక్తం చేశారు సకాలంలో పైర్లకు నీటి తడులను అందించి పంటలను దిగి పంటలను కాపాడి అతికి దిగిబడులు అధిక దిగుబడులు వచ్చే విధంగా కృషి చేసిన డాక్టర్ లక్ష్మీ దంపతుల మేలును ఎన్నటికీ మర్చిపోలేమని,గత 15 సంవత్సరాల నుండి ఈ కాలవకు ఏనాడు నీరు రాలేదని రైతులు తెలిపారు.



## వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవ మహోత్సవంలో జంకె

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని రాయవరం గ్రామంలో శ్రీలక్ష్మీ అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, పట్టాభి రామస్వామి వార్ల 21వ వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు వైఎస్ఆర్సీపీ పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజి శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశంకర విద్యాలయానికి పుష్పగిరి పీఠాధిపతి

బాపట్ల మేజర్‌న్యూస్: పుష్పగిరి పీఠాధిపతి బుధవారం బాపట్ల శ్రీ శంకర్ విద్యాలయను దర్శించారు. శ్రీ శంకర విద్యాలయం వారిని వేదమంత్రాలతో సాదరంగా ఆహ్వానించారు.అధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ విద్యా శంకరా భారతి మద్వినో దండ స్వామి వేద పాఠశాల విద్యార్థులతోను అధ్యాపకుల తోను సంఘ సభ్యులకు అనుగ్రహ భాషణ చేశారు స్వామి వేద విద్య ప్రస్థానాన్ని విద్యార్థులకు వివరించి విద్యార్థులను ప్రోత్సహించారు.విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదము అందించారు కార్యక్రమంలో కార్యనిర్వాహకులు సంఘ సభ్యులు చలపతిరావు, భుజగేంద్ర మౌళి శ్రీనివాస్ శర్మ శ్రీరామ శర్మ శ్రీకాంత్ బాబు నాగేంద్ర భక్తులు పాల్గొన్నారు.

## రబీలో సాగు చేసిన పంటలకు ఈ-క్రాప్ చేయించుకోవాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు రబీలో సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ.తిరుమలరావు కోరారు. మండలంలోని ఈదర పూరిమెట్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి తిరుమల్ రావు మాట్లాడుతూభూసార పరీక్షా ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులను వాడుకోవాలని సూచించారు. భూమిలో ఉన్న పోషక లోపాన్ని ఆధారం చేసుకొని ఎరువులు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారిణి వేమూరి శ్రీకీర్తి ,గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ మాసుమ్ బాజీ, తిప్పాస్వామి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఎర్రగొండపాలెం - త్రిపురాంతకం రోడ్డుకు మహర్దశ

- 9 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన టిడిపి ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడమే ధ్యేయంగా అడుగులు పడుతున్నాయి. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి ఎట్టకేలకు మోక్షం లభించింది. సుమారు 9 కోట్ల రూపాయల భారీ అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు విస్తరణ మరియు మరమ్మతు పనులకు స్థానిక నేత ఎరిక్షన్ బాబు ఘనంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎర్రగొండపాలెం - త్రిపురాంతకం మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నిధులను మంజూరు చేయించినట్లు తెలిపారు.రోడ్డ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆయన ఆదేశించారు.ప్రజల భద్రత మాకు అత్యంత ముఖ్యం. నియోజకవర్గంలో గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా పని చేస్తున్నాం. ఈ 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే రహదారి ఈ ప్రాంత రూపురేఖలను మారుస్తుంది.ఈ పనులు ప్రారంభం కావడంతో నియోజ కవర్గ ప్రజలు, ముఖ్యంగా వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కమిటి చైర్మన్ చేకూరి సుబ్బారావు మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగలరెడ్డి, పోట్ల గోవిందు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, శనగ నారాయణరెడ్డి, బోగోలు వెంకట సుబ్బారెడ్డి,తోట మహేష్ నాయుడు, వేగినటి శ్రీను పాల్గొన్నారు.



## 26న జరిగే మాల మహానాడుకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన మల్లెల

బాపట్ల, మేజర్‌న్యూస్: పొన్నూరు పట్టణ ఈనెల 26న జరిగే మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించబడే రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సభ కార్యక్రమానికి బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ను ఆహ్వానించారు. సందర్భంగా మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకటరావు,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ నరేంద్ర వర్మ దుశాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దారా అంబేద్కర్,మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు,ఆర్య నవీన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమానికి తప్పకుండా హాజరు అవ్వాల్సిన బాధ్యత తనపై ఉంది అని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ అనేది ఇప్పుడున్న సమాజంలో ఎంతో అవసరమైన అంశం అని తెలియజేశారు అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అనేది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత గిరిజన ప్రజలకు అందించిన గొప్పవరం అని తెలియజేశారు.కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులను హృదయపూర్వకంగా అభినందించారు .

# అబ్దుల్ సాద్ ఉనైస్‌ను అభినందించిన కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల



ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 స్టేట్ క్రికెట్ టీం లో బాపట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి అబ్దుల్ సాద్ ఉనైస్ ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి .వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో అబ్దుల్ సాద్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ అండర్ 14 క్రికెట్ టీం లో బాపట్ల పట్టణానికి చెందిన అబ్దుల్ సాద్ ఎంపీ కావడం సంతోష దాయకమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా తమ ప్రతిభను కనబరిచా లన్నారు. అదే స్ఫూర్తితో చిన్ననాటి నుండి క్రికెట్ మీద మక్కువతో అండర్ 14 జిల్లా సెలక్షన్ లో జిల్లా టీం లో ఎంపిక కావడం జరిగిందన్నారు. పేరేచర్ల లో జరిగిన జిల్లా టీం లో 3 మ్యాచుల్లో 220 పరు గులు ,5 వికెట్లు సాధించి ఉత్తమ కనపరచడంతో సెంట్రల్ జోన్లో టీం లో స్థానం సాధించ డం జరిగిందన్నారు. జోన్ మ్యాచెస్‌లో 6 ఇన్నింగ్స్ లో 16 వికెట్లు సాధించడంతో అబ్దుల్ సాద్ ను స్టేట్ టీం కి ఎంపిక చేయడం జరిగిందన్నారు. అబ్దుల్ సాద్ ను చిన్ననాటి నుంచి కోచింగ్ ఇస్తున్న కోచ్ సయ్యద్ అమీర్‌ను సాద్ఉనైస్ ను ప్రోత్సహిస్తున్న బాపట్ల క్రికెట్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు.

## నేడు విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు



కొండేపి, మేజర్‌న్యూస్: ఈనెల 25న జరుగు ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని నేటి 22వ తేదీ అనగా గురువారం నుండి నియోజకవర్గస్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ వక్తృత్వ పోటీలు నిర్వహించను న్నట్లు తాసిల్దార్ శీలం శ్రీనివాసరావు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీలు నా భారతదేశం, ప్రజాస్వామ్య భారతదేశంలో మంచి హృదయం గల పౌరుడు అనే అంశాలపై వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పోటీలను అనకర్లపూడి వద్ద ఉన్న శాంతినికేతన్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలకు నియోజకవర్గంలోని 6 మండలాల నుండి ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలోని ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు జూనియర్స్ విభాగంగాను డిగ్రీ విద్యార్థులు జూనియర్స్ విభాగం గాను పరీక్షలు నిర్వహించి పోటీలో ప్రథమ స్థాయిలో నిలిచిన విజేతలను జిల్లా స్థాయి పోటీలకి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకొని తన మేధాశక్తిని పెంచుకోవాలని ఆయన సూచించారు.

# రైజ్‌లో ఎఐ, రోబోటిక్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సమీపంలోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులకు భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానంలో ప్రావీణ్యం కల్పించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ విభాగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఘనంగా ప్రారంభించారని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన Hackboats కంపెనీ కో-ఫౌండర్ మోనిక, ముఖ్య అతిథిగా పాల్గొని రైజ్ కళాశాల డైరెక్టర్ భాస్కరరావుతో 3 సంవత్సరాలపాటు ఎంఓయూ చేసుకొని, అనంతరం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు ల్యాబ్‌ను ప్రారంభించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఏఐ, రోబోటిక్స్ రంగాల్లో వేగంగా మారుతున్న పరిశ్రమ అవసరాలు, ఉద్యోగ అవకాశాలు, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం ద్వారా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాల్సిన విధానంపై విలువైన సూచనలు చేశారు.





హాక్‌బోట్స్ కంపెనీ హెడ్ ఆపరేటర్ లిఖిత్, రోబోటిక్స్ ఇంజనీర్ శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు టెక్నికల్ ట్రైనింగ్, హ్యాండ్స్-ఆన్ ప్రాక్టీస్, లైవ్ ప్రాజెక్ట్స్, మెంటారింగ్ వంటి అంశాల్లో హాక్‌బోట్స్ అందించే సహకారాన్ని వివరించారు. ఈ సెంటర్ ద్వారా విద్యార్థులు ఎఐ, రోబోటిక్స్‌స, ఎంబెడెడ్ సిస్టమ్, ఆటోమేషన్ వంటి రంగాల్లో ప్రాక్టికల్ అనుభవం పొందుతూ, నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళా శాల గౌరవ చైర్మన్ ఇస్కాల రంగమన్నారు ఎఐ అండ్ రోబోటిక్స్ ఆఫ్ ఎక్సలెన్స్ మాట్లాడుతూ విద్యార్థుల సాంకేతిక ఎదుగుదలకు, ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాలను అందిపుచ్చుకోని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచన చేశారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# రైతుల భూ వివరాలు, వ్యక్తిగత సమాచారం పక్కాగా ఉండాలి

పట్టాదారు పాసు పుస్తకాల పరిశీలనను తనిఖీ చేసిన జేసి గోపాలకృష్ణ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఈతముక్కల గ్రామం లో జరుగుతున్న పట్టాదారు పాసు పుస్తకాల వెరిఫికేషన్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ బుధవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డుల పరిశీలన తీరును ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం ఫీల్డ్ స్టాఫ్‌తో సమీక్ష నిర్వహించి, విధి విధానాలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా చర్చించి, పట్టాదారు పాసు పుస్తకాల నమూనా ప్రతులను వారి వివరాలతో సరిపోల్చి పరిశీలించారు. రైతుల భూ వివరాలు, వ్యక్తిగత సమాచారం సరిగా నమోదయ్యాయా లేదా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా జాయింట్‌కలెక్టర్ మాట్లాడుతూ భూమి రికార్డుల ధృవీకరణ అనేది అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ఇందులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈతనిఖీలో తహసీల్దార్ డి.రామానాయుడు, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అక్రమ లేఅవుట్లపై మున్సిపల్ అధికారులు కొరడా

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ లే అవుట్లపై మున్సిపల్ అధికారులు కొరడా ఝులిపించారు. అనుమతిలేకుండా లే అవుట్ల పేరుతో స్థలాల విక్రయాలు చేస్తే ప్రజలను మోసం చేసినా చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. నిర్ధాక్షణ్యంగా లేఅవుట్లు తొలగిస్తామని మున్సిపల్ కమీషనర్ ఇవి రమణ బాబు ఆదేశాల మేరకు బుధవారం పట్టణ టౌన్ ప్లానింగ్ విభాగ అధికారుల ఆధ్వర్యంలో కొమరోలు టు నర్వా ప్రధాన రహదారి సమీపంలోని అక్రమ లే అవుట్లను పరిశీలించి అనుమతులు లేవని హద్దురాళ్ళను, లే అవుట్లను జేసీబీతో ధ్వంసం చేసారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ అక్రమ లే అవుట్ దారులకు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసిన మార్పురాలేదన్నారు. అక్రమ లే అవుట్లు చట్టరీత్యా నేరమని పదే పదే చెబుతున్నా అనుమతులు తీసుకోకుండా లే అవుట్లు వేసి సామాన్య ప్రజలకు అధి కధరలకు విక్రయిస్తూ మౌలిక వసతులు లేకుండా కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారు. మున్సిపల్ కార్యాలయం వారి అనుమతులు తీసుకోకుండానే అనుమతులు ఉన్నాయని బూటకపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారు. అనధికార లే అవుట్లను ఎసరస్ స్కీమ్ క్రింద క్రమబద్ధీకరించుకోమని పలుమార్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు చెప్పినా ఆదేశాలను దిక్కరించి మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు స్థలాల కొనుగోలు సమయంలో అక్రమమా, సక్రమమా లే అవుట్లను పరిశీలించి కొనుగోలు చేసుకొని ఆర్థికంగా నష్ట పోకుండా చూసుకోవాలని గిద్దలూరు పట్టణ ప్రజలకు తెలియజేశారు.

# పారిశుధ్య నిర్వహణలో ఒంగోలు ఆదర్శంగా ఉండాలి





నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: పారిశుధ్యం నిర్వహణలో ఒంగోలు నగరాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు కోరారు. స్వచ్ఛ మిత్రలు, శానిటరీ మేస్త్రీలతో కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో 'వావ్ 'కార్యక్రమాలను విస్తృత పరచాలని చెప్పారు. వావ్ కార్యక్రమం కింద నగరంలోని ఐదు పారిశుధ్య డివిజన్ల పరిధిలో ఐదు వార్డులను మోడల్ వార్డులుగా తీసుకొని మెరుగైన పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. మోడల్ వార్డులుగా తీసుకున్న ప్రాంతాలను ఒక వీధిని ఎంపిక చేసుకొని ఆ వీధిలో ప్రతి రోజూ వందశాతం చెత్త సేకరణ, తడి, పొడి చెత్తలను వేరు చేసి అందజేసే విధానం అమల్లోకి తీసుకోని రావడం, ప్రతి రోజూ డ్రెయినేజీలను శుభ్రం చేయడం నిర్వహించాలన్నారు. ఈ ఐదు వార్డుల్లో వచ్చిన మార్పును నగరమంతా పరిచయం చేయాలని చెప్పారు. సమావేశంలో హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరి సూపర్ వైజర్ ఎన్ పిచ్చయ్య, షేక్ బాజ్జీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఎన్టీఆర్ నాటకోత్సవాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ కళా పరిషత్ 4వరోజు కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సాయంత్రం దత్తాత్రేయ నాదస్వర బృందం వారి నాదస్వరంతో ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీసరస్వతీ కోలాట సమాజం, కమ్మవారిపాలెం వారి కోలాట ప్రదర్శన, అభయాంజనేయ కోలాట సమాజం వారి కోలాటం ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. తదుపరి ప్రదర్శించబడిన 'మమ్మల్ని బ్రతకనివ్వండి' సాంఘిక నాటకం ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన 'ప్రపంచ తంత్రం' బాలల నాటిక అత్యంత అద్భుతంగా సాగి అందరి ప్రశంసలు పొందింది. చివరగా శ్రీశ్రీ రచించిన 'చరమ రాత్రి' యువ నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

## క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మంగళగిరి బైపాస్ రోడ్డులోని బోగి ఎస్టేట్స్‌లో నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివ అనగాని సత్యప్రసాద్, ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు, షాప్ చైర్మన్ రవి నాయుడు తదితరులు ఉన్నారు.




## ఒంగోలులో ట్రిబుల్ ఐటి కేటాయించాలి

### ఏపి విద్యార్థి యువజన జేఏసి అధ్యక్షులు రాయపాటి జగదీష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఒంగోలులోనే ట్రిబుల్ ఐటీ కేటాయించాలని ఏపీ ట్రిబుల్ ఐటీ ఛాన్సలర్, ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మధు మూర్తికి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసి రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ వినత పత్రం అందజేశారు. బుధవారం ఒంగోలు ట్రిబుల్ ఐటీ కాలేజీలో కలిసి మాట్లాడారు. ఎన్నో పోరాటాల ద్వారా 2016లో ట్రిబుల్ ఐటీ సాధించుకున్నామని, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా రాజకీయ నాయకులు వ్యవహరించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఒంగోలు ట్రిబుల్ ఐటీ ఒంగోలులోనే ఉండాలని కోరారు. 200 నిరుద్యోగ కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని ఒంగోలులోనే ట్రిబుల్ ఐటీ ఉండాలి మార్కాపురంలో కొత్త ట్రిపుల్ ఐటీ ని కేటాయించాలని ఛాన్సలర్‌కి వివరించారు. ప్రొఫెసర్ మధు మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్లి ప్రకాశం జిల్లా విద్యా సమస్యల మీద కలిసి మాట్లాడుతానని విద్యార్థి జేఏసీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాజీవ్, బెంజిమెన్ ఈస్టర్ జాన్సన్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను రైల్వే జిఎం దృష్టికి తీసుకెళ్లిన బిజెపి కృష్ణారావు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ పరిశీలించుటకు విచ్చేసిన తక్షణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వాత్సవ ను మార్కాపురం నియోజకవర్గ బిజెపి నాయకులు పివి కృష్ణారావు కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ మన జిల్లాలో గల రైల్వే సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో రైళ్లకు స్టాప్ కల్పించాలని ప్రతి రైలుకు జనరల్ బోగీలు పెంచాలని నడికుడి మీదుగా హైదరాబాద్కు మార్కాపురం నుండి కొత్తగా రైలు వేయాలని తిరుపతి నుండి నంద్యాల వరకు వచ్చుచున్న ట్రైన్లు మార్కాపురం వరకు పొడిగించాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో వచ్చే శ్రీశైలం భక్తులకి పెద్ద స్థాయిలో డార్మెటరీ నిర్మాణం కూడా పూర్తి చేయాలని పగటిపూట విజయవాడకు వెళ్లేందుకు నూతన ట్రైన్ ఏర్పాటు చేయాలని విజయవాడ నుండి మార్కాపురం మీదగా బెంగళూరుకి వందే భారత్‌ట్రైన్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపై వారికి విన్నవించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కడియం రామయ్య, లక్ష్మీదేవి, ప్రవీణ్ కుమార్, సుబ్బారావు, రామకృష్ణ, సతీష్, శేషిరెడ్డి, రాఘవేంద్ర, నాగరాజు, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విశ్వకర్మ సిద్దు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గానాల రామ్మూర్తి జయంతి

పంగులూరు, మేజర్‌న్యూస్: అగ్రవర్ణాలుగా ఉన్న విశ్వబ్రాహ్మణులను రిజర్వేషన్ కల్పించి బీసీలుగా మార్చడానికి అవిరాళ కృషి చేసిన మహానుభావుడు పండిత గానాల రామమూర్తి అని విశ్వకర్మ సిద్దు సేవ ట్రస్ట్ చైర్మన్ సిద్దు వెంకట సుబ్బారావు అన్నారు. అద్దంకి బధిర మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో శ్రీ విశ్వకర్మ సిద్దు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పండిత గానాల రామమూర్తి 134వ జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించారు. విద్యార్థులకు, పళ్ళు, బిస్కెట్లు ప్యాకెట్లు పంపిణీ చేశారు. గతంలో బుక్స్ పంపిణీ, వస్త్రములు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజానికి అవసరమైన ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సిద్దు వెంకట సుబ్బారావు తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల



## పొదుపు సంఘాల సిఆర్పిలకు శిక్షణ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల మహిళా సమాఖ్యలో జు–నారీ, సిఆర్పిలకు శిక్షణా కార్య క్రమం నిర్వహించారు. మండలంలోని 17 గ్రామ సంఘాలలోని 75 మందికి శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా పదవ తరగతి అంత కన్నా ఎక్కువ చదువుకున్న గ్రూపు సభ్యుల్లో సభ్యురాలిని 10 గ్రూపులకు ఒక జు–నారీ, సి.ఆర్పిగా ఎంపిక చేసి, 25 తక్కువ సంఘాల కన్నా గ్రామ సంఘాలకు 2లను, అలానే 25 కన్నా ఎక్కువ గ్రూపులు ఉన్న గ్రామ సంఘాలకు 10 గ్రూపులకు ఒక జు–నారీ ఇద్దరు సిఆర్పిల చొప్పున మన మండలంలో 49 గ్రామ సంఘాలల్లో 1486 గ్రూపులకు గాను 144 మంది జు–నారీలు మరియు 72 మంది సి.ఆర్.పి ఎంపిక చేసి మొదటి రోజు 17 గ్రామ సంఘాల లోని 75 మందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బి. శ్రీనివాస ప్రసాద్, సీసీలు.రామారావు, సుధాకర్, ఝాన్సీ, అకౌంటెంట్ హర్షణ, జు–నారీ, సి.ఆర్.పి, వివో ఏలు మండల సమాఖ్య అధ్యక్షులు యెసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ రైతులకు యాజమాన్య పద్ధతులపై శిక్షణ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలం రెడ్డిపాలెంలోని రైతులకు జిల్లా వనరుల కేంద్రం నుండి పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. రామ్ మోహన్‌రావు మాట్లాడుతూ రైతులకు వేరుశనగ పంట సాగు గురించి యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం అవలంబిస్తున్న పంట సాగు పద్ధతులు గురించి తెలిసికొని అందులో రైతులకు పంట లాభదాయకంగా ఉండాలంటే పాటించాల్సిన మెలకువలు గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి వివరించి ట్రైకోడెర్మ విరిడి, సుడోమోనాస్ లను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జీ. కిశోర్ బాబు మాట్లాడుతూ పురుగు మందులు, రసాయన ఎరువుల వాడకంను తగ్గించాలని, పంట లాభదాయకంగా ఉండాలంటే యాజమాన్య పద్ధతులను పాటిస్తూ ఖర్చులను తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ అజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ పి. శ్రావణ్, రైతులు పాల్గొన్నారు.

## మానవతానికి మారుపేరు ముప్పవరపు సుచిత్ర

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ :మండల మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య భార్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటారు. మంగళవారం ఒంగోలు నుండి అమరావతి వెళుతుండగా చిలకలూరిపేట బస్ డిపో సమీపంలో రోడ్డుపై యువతి ఆపరస్మిక స్థితిలో ఉండడం గమనించి వెంటనే యువతికి సహాయ చర్యలు అందించారు. ఆమె వివరాలు తెలుసుకొని స్వయంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ధైర్యాన్ని తెలిపారు. సమీపంలో గల వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పరిసర ప్రాంత ప్రజలు , మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంక్షేమ ప్రజా సేవలు చేసిన వారి కుటుంబ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అన్ని వేళల అండగా ఉంటుందని తెలిపారు



# రెవెన్యూ రికార్డులను పరిశీలించిన జేసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ ఒంగోలు కలెక్టరేట్‌లోని రికార్డు రూమును సందర్శించి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఇటీవల జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రకాశం జిల్లా నుండి నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పడినందున, మార్కాపురం జిల్లాకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సదరు జిల్లాకు పంపుటలో భాగంగా రికార్డుల విభజన ప్రక్రియను జిల్లా రెవెన్యూ అధికారి, సంబంధిత సెక్షన్ అధికారులతో కలసి పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంట కలెక్టరేట్ ఏఓ టి. రవి, సంబంధిత సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



# మనోధైర్యంతో 'మొంథా'ను ఎదుర్కొగలిగాం






**మొదటి పేజీ తరువాయి** ద్వారా సమస్యను త్వరగా పరిష్కరించగలిగామన్నారు. ఈ అనుభవాలను డాక్యుమెంటేషన్ ద్వారా భావితరాలకు ఒక దిక్సూచిగా ఉంటుందన్నారు.

### యంత్రాంగం అప్రమత్తతో తప్పిన విపత్తు ఎమ్మెల్యే బీఎన్

సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ తుఫాను అతి తీవ్రమైనదై నప్పటికీ దాని వలన కలిగే నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించగలిగామన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు చరిత్రలోనే గరిష్ట స్థాయిలో వరద వచ్చినప్పటికీ సమర్థంగా నియంత్రించగలగటం గొప్ప విషయం అన్నారు. ఈ ప్రాజెక్టుకు గేట్లను బిగించే విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న సత్వర నిర్ణయం, విపత్తుల సమయంలో అధికార యంత్రాంగం త్వరగా స్పందించడం వలన రోజుల వ్యవధిలోనే పరిస్థితిని సాధారణస్థితికి తీసుకురాగలిగామన్నారు.

### పొలిటికల్ గవర్నెన్స్‌తో తగ్గిన తుఫాను నష్ట తీవ్రత: ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్

ఒడా ఛైర్మన్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెప్పున్న పొలిటికల్ గవర్నెన్స్ వలన నష్ట తీవ్రతను తగ్గించగలిగామన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకున్న జిల్లా యంత్రాంగాన్ని ఆయన అభినందించారు.

### మున్సిపల్ కార్మికుల సేవలు అభినందనీయం: మేయర్ గంగాడ సుజాత

మేయర్ మాట్లాడుతూ తుఫాను సమయంలో మున్సిపల్ సిబ్బంది చేసిన సేవలను కొనియాడారు. పోతురాజు కాలువలో రూ.80 లక్షలతో పూడికతీత పనులను మే నెలలోనే చేపట్టడము ద్వారా నష్టాన్ని సాధ్యమైనంతగా తగ్గించగలగామన్నారు. ఈ దిశగా కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యేకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### దిక్సూచిగా డాక్యుమెంటరీ: కలెక్టర్ పి.రాజాబాబు

కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు సమస్య ఉన్న ప్రాంతాన్ని జియో కోఆర్డినేట్స్ ఆధారంగా గుర్తించి, ఫోటోలు వీడియోలతో డాక్యుమెంటేషన్ చేయించానన్నారు. జిల్లాపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిన ఈ తుఫానుకు సంబంధించిన అనుభవాలను మండలాల వారీగా క్రోడీకరించి రూపొందించిన ఈ పుస్తకం, భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కొనడంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

### సమన్వయంతోనే సత్వర ఫలితాలు: ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ విపత్తులను ఎదుర్కొనడములో అనుభవాలను క్రోడీకరించి పుస్తక రూపంలో తీసుకురావటం ఇదే మొదటిసారి కావచ్చు అని అన్నారు. తుఫాన్ సమయంలో సమన్వయంతో వ్యవహరించటం వలన సత్వరమే ప్రజలకు ఊరట కలిగిందన్నారు.

### భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కోగలం: జేసి ఆర్.గోపాలకృష్ణ

జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ తుఫాన్ సమయంలో ఎదురైన పరిస్థితులను గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వాటిని సమర్థంగా ఎదుర్కొనేలా అనుభవాలకు అక్షర రూపాన్ని ఇవ్వటం ద్వారా మార్గాన్ని సులభతరం చేస్తుందన్నారు. తుఫానుకు ముందు, తుఫాన్ సమయంలో ఎదురైన సమస్యలను, పరిస్థితిని సత్వరమే చక్క దిద్దడం ద్వారా ఆ తర్వాత నెలకొన్న పరిస్థితులను తెలియజేసేలా రూపొందించిన వీడియోను ప్రజా ప్రతినిధులు వీక్షించారు. ఫోటో ఎగ్జిబిషన్‌ను కూడా తిలకించారు. కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లను ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో బి.ఓబులేసు, మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు 'శక్తి' కవచం




**మొదటి పేజీ తరువాయి** చేసే మహిళలు, విద్యార్థినులు, ఉద్యోగినులకు ఈ యాప్ ఒక భద్రతా కవచంగా నిలుస్తోంది. కుటుంబ సభ్యుల వివరాలను యాప్‌లో నమోదు చేసుకునే సదుపాయం ఉండటంతో, అత్యవసర పరిస్థితుల్లో వారికి కూడా అలర్ట్ వెళ్లేలా ఏర్పాటు చేశారు. 'పోలీస్ శక్తి' యాప్ వినియోగంపై పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాలేజీలు, కార్యాలయాలు, గ్రామాలు, పట్టణాల్లో యాప్ డౌన్‌లోడ్, వినియోగ విధానాలపై శిక్షణ ఇస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. ఇప్పటికే వేలాది మంది ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించుకుంటుండగా, అనేక ఘటనల్లో వేగవంతమైన పోలీస్ స్పందనతో ప్రాణాలు కాపాడబడిన ఉదాహరణలు ఉన్నాయి. మహిళల భద్రత అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ సహకారంతో 'పోలీస్ శక్తి' యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజా భద్రతకు అనుసంధానం చేస్తూ రూపొందించిన ఈ యాప్, ముఖ్యంగా విద్యార్థినులు, ఉద్యోగినులు, ఒంటరిగా ప్రయాణించే మహిళలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోంది. ఆపద సమయంలో యాప్‌లోని ఎమర్జెన్సీ బటన్‌ను ఒక్కసారి నొక్కితే చాలు, సంబంధిత పోలీస్ కంట్రోల్ రూమ్‌కు తక్షణమే అలర్ట్ వెళ్తుంది. బాధితురాలి లైవ్ లొకేషన్, మొబైల్ వివరాలు, ముందుగా నమోదుచేసుకున్న ఎమర్జెన్సీ కాంటాక్ట్‌కు సమాచారం చేరుతుంది. దీంతో సమీపంలోని పోలీస్ బృందం వేగంగా స్పందించి ఘటన స్థలానికి చేరుకుంటుంది. ఈ యాప్‌లో ట్రాకింగ్ సౌకర్యం, వాయిస్,వీడియో అలర్ట్, ఫేక్ కాల్ ఫీచర్, హెల్ప్‌లైన్ నంబర్ల సమగ్ర సమాచారం వంటి అనేక భద్రతా అంశాలను పొందుపరిచారు. అవసరమైతే కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా తక్షణ సమాచారం వెళ్లే విధంగా యాప్‌ను రూపొందించారు. మహిళలపై వేధింపులు, చీకటి వేళల్లో ప్రయాణాలు, ఒంటరి పరిస్థితుల్లో ఎదురయ్యే ప్రమాదాల నేపథ్యంలో పోలీస్ శక్తి యాప్ మహిళలకు ధైర్యం నింపే సాధనంగా మారిందని అధికారులు చెబుతున్నారు. ఈ యాప్ వలన ఇప్పటికే పలు ఘటనల్లో మహిళలకు తక్షణ రక్షణ లభించిన ఉదాహరణలు ఉన్నాయని పోలీస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమాల ద్వారా, మహిళలు ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని సూచిస్తున్నారు. భద్రత విషయంలో నిర్లక్ష్యం వద్దని, టెక్నాలజీని రక్షణగా మార్చుకోవాలని పోలీసులు పిలుపునిస్తున్నారు.

# స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి బాపట్ల



స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు నిర్మాణ పనులపై బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు వడివడిగా కొన సాగించాలని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి 2026వ సం వత్సరం బంగారు సంవత్సరంగా నిలుస్తుందన్నారు. పర్యాటక రంగం మాస్టర్ ప్లాన్ లో గుర్తించిన రాష్ట్రీయ రహదారుల అభివృద్ధికి వేగంగా అంచ నాలు రూపొందించాలని ఆర్ అండ్ బి అధికా రులను ఆదేశించారు. సూర్యలంక, వాడరేవు, పాండురంగాపురం, రామాపురం బీచ్ లు మరింత ప్రాచుర్యంలోకి రానున్నాయని వివరిం చారు. ఇప్ప టికే జాతీయ రహదారులు అనుసంధానం అవుతు న్నాయన్నారు. హౌస్ బోట్ ఏర్పాటు, పేరలి కాల్వ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి వేగంగా అనుమతులు వచ్చాయని కలెక్టర్ చెప్పారు. జల వనరుల శాఖ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి వేగంగా అనుమతులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు లభించిన నేపథ్యంలో వడివ డిగా పనులు జరగాలని అధికారులను ఆదేశిం చారు. ఫిష్ ఆంధ్ర యూనిట్లు సూర్యలంకలో తక్షణమే గ్రౌండింగ్ చేయాలన్నారు. హరిత రిసార్ట్స్ లో సమావేశ మందిరం త్వరగా పూర్తిచేయా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి షేక్ అలి అస్గర్, బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, ప్రాజెక్ట్ మేనేజర్, అనుబంధ శాఖ అధికారులు వీక్షణ సమావేశం ద్వారా పాల్గొన్నారు.



## ప్రదీప్‌కు సానికొమ్ము ఘన నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నందనవనం పంచాయతీ గ్రామంలో పాపిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ కోదమల కృపయ్య తమ్ముడు కుమారుడు ప్రదీప్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. మృతదేహానికి హనుమంతుల పాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పారమార్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రతి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నక్కలపాలెంలో నేత్రదానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలంలోని నక్కలపాలెం గ్రామంలో 728 వ నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన గొర్రె ముచ్చు రమాదేవి (55) మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. రోటరీ అవయవదాన కమిటి సభ్యులు సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లుకు సమాచారం అందించారు. దీంతో వారు గుంటూరు శంకర కంటి వైద్యశాల వైద్యులకు సమాచారం అందించటంతో వైద్యులు నక్కలపాలెం వచ్చి రమాదేవి కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు దాత భర్త సలోమన్, కుమారుడు వెంకటేష్, కుమార్తె సుకన్య , కుటుంబ సభ్యులను రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు బలగం కోటేశ్వరరావు, అలవల రాఘవరెడ్డి, కోశాధికారులు గోరంట్ల కోటేశ్వరరావులు అభినందించినారు.

# నల్లతామర పురుగు నివారణపై దృష్టి: బి.సంపత్‌కుమార్



కురిచేడు, మేజర్‌న్యూస్: మండ లంలోని పెరంబుట్లపాలెం కాటంవారి పల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముం దుగా గ్రామంలో సాగు చేసినటు వంటి పొగాకు మిరప పంటలను పరిశీలిం చడం జరిగింది. ఆయన పరిశీలనలో ప్రస్తుతం మిరప పంటలో నల్ల తామర పురుగు ఎక్కువగ్గ ఉండి పంటకు ఎక్కువ నష్టం కలిగిస్తుందని గమనించటం జరిగింది. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ ఈ నల్ల తామర పురుగు నివారణ పై రైతులు ఎక్కువ దృష్టి పెట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిష్కారాలు, అధికారుల వివరములు, ప్రభుత్వం ద్వారా పొందినటువంటి లబ్ది వివరములు, మద్దతు ధరలు అన్ని రకాలు యాప్‌లో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవికాంత్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు సాయి చరిత, మేరి, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.



## స్పెల్‌బి పోటీలలో పర్చూరు విద్యార్థి ప్రథమస్థానం

పర్చూరు, మేజర్‌న్యూస్: బుధవారం బాపట్ల జరిగిన జిల్లా స్థాయి స్పెల్ బి పోటీలలో పర్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి అభ్యసి స్తున్న పాత్రు రాజేంద్ర ప్రథమ స్థానంలో విజయం సాధించాడు. విజ యం సాధించిన విద్యార్థికి బాపట్ల జిల్లా విద్యాశాఖ అధి కారి డి శ్రీనివాసరావు మె మెంటోన్ అందజేసి అభినం దించారు. నేడు గుంటూరులో జరగనున్న జోన ల్ పోటీల లో. పాత్రు రాజేంద్ర పాల్గొంటున్నట్టు పాఠశాల ప్రధానో పాధ్యా యుడు మోదుగు నాగిరెడ్డి ఒక ప్రకటన లో తెలి పారు. విద్యార్థిని. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోదు గు నాగిరెడ్డి, ఉపాధ్యాయుడు బొజ్జ సురేష్, ఉపాధ్యా యు రాలు నాగలక్ష్మి, విద్యార్థులు రాజేంద్రను అభినందించారు.



## జాలాది మోహన్‌కు సేవా పురస్కారం

చీరాల, మేజర్‌న్యూస్: సామాజిక, సాహిత్య సేవలకు గుర్తింపుగా జాతీయ కవి జాలాది మోహన్ ను సేవా ప్రపూర్ణ పురస్కారంతో సత్కరించారు. బుధవారం విజయ వాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో కొండా నరసింహారావు ఐపీఎస్ చేతుల మీదుగా పుర స్కారం అందజేశారు.ఈ కార్యక్రమాన్ని తెలుగు అసోసి యేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ తదితర సాహిత్య సంస్థలు నిర్వహించాయి. ఈ సందర్భంగా జా లాది మోహన్ అందిస్తున్న సేవలను వక్తలు ప్రశంసించారు.



## సమస్యలపై రైల్వే జీఎంకు వినతిపత్రం అందించిన ఒరుగంటిమల్లి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం రైల్వే స్టేషన్‌కు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వాత్సవ్‌ను కలిసి పలు సమస్యలపై ప్రయాణీకుల సం ఘం అధ్యక్షుడు ఒరుగంటి మల్లిక్, మాజీ డీఆర్ సీసీ మెం బర్ షేక్ ఇస్మాయిల్, ప్రయాణికుల సంఘం ట్రెజరర్ కొప్పు రపు శ్రీనివాసులు తదితరులు వినతిపత్రం అందచేశారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు



దర్శి, మేజర్‌న్యూస్: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నియోజకవర్గస్థాయిలో వ్యాసరచన వక్తృత్వం క్విజ్ పోటీలను నిర్వహిం చారు. పదహారవ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని బుధ వారం దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు నియోజకవర్గస్థాయి వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీలు దర్శి ఎన్నికల విభాగం నిర్వహించారు. ఎన్నికల భాగస్వామ్యం లో విద్యార్థులపాత్ర అనే అంశంపై దొనకొండ జూనియర్ కళాశాల విద్యార్థి వి.హనోకు చక్కని వ్యాసం వ్రాసి ప్రథమ బహుమతి పొందారు. అలానే ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి టి.గోపి మంచి ప్రసం గంతో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. క్విజ్ పోటీలలో డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమబహుమతి గెలుచుకున్నారు. విజేతలకు దర్శి తహశీల్దారు శ్రావణ్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభుదాస్‌లు మెరిట్ సర్టిఫికేట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి ఎలక్షన్ డిటి దేవ ప్రసాద్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## కాలవలో పడి గల్లంతైన వ్యక్తి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం పరిధిలోని నరసాయపాలెం గ్రామ నివాసి మిక్కిలి శరత్ బాబు గ్రామంలోని క్రిష్ణ కాలువలో జారిపడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో బాపట్ల ఆర్డీవో గ్లోరియా మండల తాసిల్దార్ షేక్ సలీమా ఆధ్వర్యంలో రెస్క్యూ టీం బృందాలను కాలువ వద్దకు పిలిపించి గాలింపు చర్యలు చేపట్టారు.

# పూలు, కూరగాయలు సాగుపై క్షేత్రస్థాయి సందర్శన





దర్శి, మేజర్‌న్యూస్: ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కుప్పంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పూలు కూరగాయలు, సాగు విధానంపై రైతులకు అవగాహన జిల్లా ఉద్యానవన శాఖ సహకారంతో ఉద్యాన పంటలు సాగు విధానంపై క్షేత్రస్థాయి సందర్శనకు రైతులను ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించే లక్ష్యంతో వెళ్ళినామని దర్శి ఉద్యాన శాఖ అధికారి ఎం.రవి వెంకన్న బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయలు, పూల మొక్కల సాగు విధానంపై క్షేత్రస్థాయి సందర్శన కొరకు కుప్పం,నియోజకవర్గంలోని అనేక మంది రైతులు సాగు చేస్తున్న దానిమ్మ, మామిడి, అరటి బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్స్, ద్రాక్ష పంటలను, పూల మొక్కలైన గులాబీ, బంతి,చామంతి, కూరగాయలు సాగులైన టమోటా, బంగాళదుంప ,క్యాబేజీ, ఆకుకూరల తోటలను క్షేత్రస్థాయిలో ఆధునిక పద్ధతి అయిన షెడ్ నెట్, పాలినెట్, డ్రిప్ పద్ధతి, నర్సరీల నిర్వహణ ఆధునిక సాంకేతిక పద్ధతులు, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి అం శాలపై ప్రత్యక్షంగా పరిశీలించన క్షేత్రస్థాయి ప్రత్యక్షంగా రైతులు తెలుసుకున్నారు. శాస్త్రవేత్తల తో పంటల సంరక్షణ, నివారణ,దిగుబడి పెంపు మార్గాలపై రైతులకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ కొత్తపట్నం అధికారి వంశీకృష్ణ, వివిధ మండలాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో ఎగిసిన మంటలు

కురిచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కురిశాడు దర్గా సెంటర్లో బుధవారం కరెంటు పోల్ పై విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు ఎగిసినాయి. కురిచేడు గ్రామంలో దర్గా వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కరెంటు స్తంభంపై విద్యుత్ ప్రసారం జరుగుతుండగానే వైర్లకు మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. అక్కడ ప్రజలు భయభ్రాంతు గురయ్యారు. ఎవరి కి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపించుకున్నారు వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా సమాచారం అందుకున్న పంచాయతీ వీధిలైట్ల మెకానిక్ లూకా సకాలంలో వచ్చి విద్యుత్ తీగల మం టలను ఆర్పటం జరిగింది. అతను చూపిన తెగువకు స్థానిక ప్రజలు అభినం దించారు. ఒకే కరెంటు పోల్ పై అనేక రకాల తీగలు కలిసిమెలిసి కుప్పలు కుప్పలుగా ఉండటంతో ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని, కనుక విద్యుత్ శాఖ వారు ఎప్పటికప్పుడు ఈ వైర్లపై దృష్టి పెట్టి ఒక నియమావళి లేకుండా లాగినటువంటి వైర్లను వెంటనే తొలగించాలని అలాంటప్పుడు ఇలాంటి సంఘటనలు సంభవించబోవని ఇలాంటి వైర్లు కరెంటు పోల్ పై అస్తవ్యస్తంగా కట్టలు కట్టలుగా కలిసి ఉన్నాయని వాటిపై కూడా విద్యుత్ శాఖ వారు దృష్టి పెట్టాలని కురిచేడు ప్రజలు తమ ఆవేదనవ్యక్తపరుస్తున్నారు.





# కనిగిరి గడ్డపై విజ్ఞాన విప్లవానికి శ్రీకారం

## సాంకేతిక విద్యతో పాటు గ్రామీణ యువతకు గ్లోబల్ అవకాశాలు

### బల్లిపల్లిలో ట్రిపుల్ ఐటీకి స్థలపరిశీలన చేసిన ట్రిపుల్ ఐటి పాలకమండలి, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం విద్యా భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక ఘట్టానికి బుధవారం శ్రీకారం చుట్టారు. కనిగిరి మండలం బల్లిపల్లిలో ఏర్పాటుకానున్న ప్రతిష్టాత్మక రాజీవ్‌గాంధీ గ్రామీణ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) కళాశాల స్థలాన్ని కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ట్రిపుల్ ఐటీ పాలకమండలి ఉపకులపతి ప్రొఫెసర్ కె.మధుమూర్తి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ఏర్పాటుకు కేటాయించిన విస్తీర్ణ భూమిని పరిశీలించారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన నిర్మాణాలపై చర్చించారు. కళాశాల మౌలిక వసతుల రూపకల్పన, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సంఖ్య తదితర అంశాలపై ఉపకులపతి, అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ ట్రిపుల్ ఐటి కళాశాల ఏర్పాటు ద్వారా సుమారు 6,600 మంది విద్యార్థులు ఒకేసారి సాంకేతిక విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందని వివరించారు. ముఖ్యంగా తాగునీటి వసతి, ప్రహరీ గోడ, విద్యార్థుల వసతిగృహాలు, తరగతి గదులు, అంతర్గత రహదారులు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటుపై కార్యాచరణకు రూపురేఖలు వేశారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాల కనిగిరి నియోజకవర్గాన్ని విద్యారంగంలో మరోస్థాయికి తీసుకెళ్లే కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ట్రిపుల్ ఐటీ కళాశాల ఏర్పాటు కావడం వల్ల ప్రకాశం జిల్లా, మార్కాపురం జిల్లా, కనిగిరి నియోజకవర్గ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య ఇంటి వద్దే అందుబాటులోకి వస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత యువతకు ఉన్నత విద్యతో పాటు గ్లోబల్ స్థాయి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కళాశాల ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయి అని తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ మధుమూర్తి మాట్లాడుతూ బల్లిపల్లి ట్రిపుల్ ఐటీ కళాశాల నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేయించి అవసరమైన పరిపాలనా అనుమతులు పూర్తిచేసి నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధికారులు, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు, రేపు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 10 గంటలకు నగరంలోని రామ్ నగర్ 2వ లైన్‌లో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30కి కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామంలో శ్రీనంద గోపాలరెడ్డి ఆధ్వర్యంలో జరుగు ఎన్‌టిఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం మాగుంట కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సాయంత్రం ఒంగోలులో మినీ స్టేడియంలో ఈనాడు డైలీ 50 సంవత్సరాలు, ఈటివీ 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో నిర్వహించు వేడుకలలో పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 23వ తేదీన ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 9.30కి ఒంగోలులో పాత బైపాస్ రోడ్డులోని సాయి ఐటిఏ కన్వెన్షన్‌లో ప్రకాశం జిల్లా క్యాటరర్స్ అసోసియేషన్ వారి ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు. 11 గంటలకు గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొంటారు. 12 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 4.30కి ఒంగోలులో సివియన్ రీడింగ్ రూమ్ వద్ద ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జరుగు ముప్పవరపు సుచిత్ర వీరయ్య గ్రంథాలయ చైర్మన్‌గా ప్రామాణస్వీకార మహోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## డిజేఆర్ ట్రస్ట్‌కు లక్ష విరాళం

### ఎమ్మెల్యే దామచర్లకు అందజేసిన మాదాల రాజా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగు దేశం పార్టీ యువ నాయకులు మాదాల రాజా డిజేఆర్ ట్రస్ట్‌కు లక్ష విరాళం అందజేశారు. బుధవారం శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విరాళ నగదును అందజేశారు. ఈ సందర్భంగా మాదాల రాజాను ఎమ్మెల్యే దామచర్ల అభినందించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ డీజేర్ ట్రస్ట్ తరుపున ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు చేపట్టిన ఉచిత విద్యకు తన వంతు సహకారం అందించాలనే ఉద్ధేశ్యంతో ఈ విరాళం అందజేసినట్లు తెలియజేశారు.






## ఆసక్తిగా ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన

పర్చూరు, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని గోల్డెన్ గార్డెన్స్‌లో శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమానికి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సాంబశివరావు, నారాయణరెడ్డి గోల్డెన్ గార్డెన్స్‌కు చేరుకోగానే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. 4వ రోజు నిర్వహించే ఎడ్ల పందేలను పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ప్రారంభించి ప్రదర్శనలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎడ్ల యజమానికి జ్ఞాపిక అందజేశారు. అనంతరం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పత్తిపాటి పుల్లారావుతో కలసి ఆసక్తిగా ఎడ్ల బల పదర్శనను తిలకించారు. ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణరెడ్డిలను చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు సన్మానించి జ్ఞాపికను అందజేశారు.



## మర్రిపూడిలో వైద్యశాలలో మందుల దగ్ధంపై డిఎంహెచ్‌వో సీరియస్



మర్రిపూడి, మేజర్‌న్యూస్: మర్రిపూడిలో ప్రభుత్వ వైద్యశాల అధికారుల నిర్వాకం మరోసారి చర్చనీయాంశమైంది. కాకర్ల ప్రభుత్వ ఆసుపత్రి ఘటన మరువక ముందే, మర్రిపూడి ప్రభుత్వ వైద్యశాలలో కూడా గడువు తీరిన మందులను బహిరంగంగా దగ్ధం చేయడం కలకలం రేపింది. రోగులకు సకాలంలో పంపిణీ చేయాల్సిన మందులు వాడకుండా విచ్చలవిడిగా నిల్వ ఉంచడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా, గడువు తీరిపోయిన మందులను ఎవరూ లేని సమయం చూసి ఆసుపత్రి సిబ్బంది దహనం చేశారు. ఆసుపత్రి ఆవరణలోనే మందులను కాల్చివేయడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ రెండు ఘటనలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు స్పందించారు. ఆయన మర్రిపూడి, కాకర్ల ఆసుపత్రులను తనిఖీ చేశారు. గడువు తీరిన మందులను పారబోసే విషయంలో నిబంధనలు పాటించకుండా, ఆవరణలో తగులబెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలం చెల్లిన మందులను ఎలా నిర్వీర్యం చేయాలనే విషయంపై జిల్లాలోని ప్రతి ఆసుపత్రి సిబ్బందికి త్వరలోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య సేవలపై, మందుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన డిఆర్వో

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 26న జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు బుధవారం సాయంత్రం ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్‌ను సందర్శించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఒంగోలు తహసీల్దార్ మధుసూదన్ రావు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ-నారీ, సిఆర్పిలకు శిక్షణ: ఏపిఎం శ్రీమన్నారాయణ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏ.పి.ఎం. మన్నారాయణ ఆధ్వర్యంలో ఈ-నా రీ,సి.ఆర్.పి.ల కొరకు శిక్షణా కార్యక్రమం బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశాలలో నిర్వహిం చారు.కొత్తగా అమలు చేస్తున్న ఈ-నారీ,సి. ఆర్.పి. వ్యూహాలలో భాగంగా ఈ శిక్షణ అమలు చేయబడుతోందని శ్రీమన్నారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వారి అవసరం ఏమిటి? వారు ఏమి చేయాలి,వారు ఏమి చేయకూడదు అనే విషయాలపై శిక్షణ నిచ్చారు.వేగవంతమైన నిర్మూలనలో భాగంగా,వారిని నియమించడం జరుగు తోందనీ.సామాజిక మూలధనాన్ని పెంచడానికి మరియు సభ్యులు,సంఘాల ఖాతాలు పారదర్శకంగా ఉండేలా చూడటానికి ఆర్‌డిపి తరపున ఎంపికను సకాలంలో మరియు విజయవంతంగా అమలు చేయడానికి ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారి అర్హతలు,సభ్యురాలు అదే సంఘం యొక్క సభ్యురాలైఉండాలని,మరియు ఆ గ్రామంలో నివసించే వారై ఉండాలన్నారు.వయస్సు 18-45 సంవత్సరాల మధ్య ఉండాలనీ,ఆమె 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు.ఆండ్రాయిడ్ ఫోన్ కలిగి ఉండాలి మరియు సంఘ కార్యకలాపాల గురించి చురుకైన సభ్యురాలై ఉండాలన్నారు.ప్రతి 10 సంఘాలకు ఒకరు ఉంటారన్నారు.చేయవలసిన పనులు.నెలవారీ సంఘ సమావేశాలను ఎలా నిర్వహించాలి, పుస్తకాలు ఎలా నిర్వహించాలి.ఆర్ఏఎస్ విధానాన్ని సభ్యులందరికీ తెలియజేయాలి మరియు ప్రతి సంఘానికి వారి ఆర్థిక కార్యకలాపాల గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ఖాతా పుస్తకాలను తమ వద్ద ఉంచుకోకూడదన్నారు. నగదు లావాదేవీలు చేయకూ డదనీ.సభ్యుల నుండి డబ్బు తీసుకోకూడదన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం తర్వాత,ర్యాలీ నిర్వహిం చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎం.రమేష్, ఎల్.సి.సి.సి కె.విధ్, సి.సి.సి.ఎన్ డి.పాక్ కె. రజని,పి.నరేంద్ర అకౌంటెంట్ జి. శిరీష,సి.ఆర్.పి.లు మరియు మండల సమన్వయకర్తలు పాల్గొన్నారు.



## వైసిపి సమీక్షా సమావేశం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జి కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ--వార్డు కమిటీలతో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా టాస్క్ ఫోర్స్ అధ్యక్షుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి రీజనల్ పొలిటికల్ అడ్వైజర్ రవీంద్రారెడ్డి చీరాల నియోజకవర్గ పరిశీలకుడు మోదుగుల బసవపున్నారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేయాలని, సూచించారు. కార్యక్రమంలో చీరాల, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ భక్తమార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లెలో వేంచేసివున్న శ్రీ భద్రావతి సమేత భావనాఋషి స్వామి వారి దేవాలయం నందు పద్మశాలీయుల మూలపురుషుడు శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.రేపల్లె పద్మశాలీయ బహూత్తమ పద్మశాలి సంఘం అధ్యక్షుడు జి.వి.నాగేశ్వరరావు,కార్యదర్శి అవ్వారు శ్యామసుందరరావు, కోశాధికారి పడవల గోపిచంద్, పాల కవర్గ సభ్యులు మునగాల నాగేశ్వరరావు, కున్నెర్ల సుబ్బా రావు, మురుగుడు వెంకటేశ్వరరావు,మాచర్ల వెంకటేశ్వర రావు,రాచాబత్తుని వెంకట కాళేశ్వరరావు,బట్టు వెంకటేశ్వర రావు, పడవల ఆదిశేషు, కందుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పడి ఒకరి మృతి

కారంచేడు, మేజర్‌న్యూస్: వరికోతల నిమిత్తం జమ్ములపాలెం వెళ్తున్న కారంచేడు గ్రామంకు చెందిన రైతు కూలీల ఆటో బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదానికి గురైంది. స్థానికుల వివరాల మేరకు.. ఆటో కారంచేడు నుంచి ఈపురుపాలెం వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న వ్యక్తిని తప్పించబోయి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో కారంచేడుకు చెందిన నక్కల వెంకాయమ్మ మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. నక్కల వెంకాయమ్మ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అల్లుకున్నాయి. కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి: మేడూరి



ఇంకొల్లు,మేజర్‌న్యూస్: రావిపూడి వెంకటాద్రి హేతువాద మానవవాద సాహిత్యాన్ని మిత్రులందరూ అధ్యయనం చేయాలని భారత హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఇంకొల్లులోని రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్‌లో జరిగిన రావిపూడి వెంకటాద్రి తృతీయ వర్ధంతి సభలో ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా మేడూరి మాట్లాడుతూ మనుషులు మారితే సమాజం మారుతుందన్నారు. మనుషుల్లో వైజ్ఞానిక వికాసం రావాలన్నారు. మార్పు తీసుకు రావాల్సిన బాధ్యత మనపైనే ఉందని గుర్తు చేశారు. భావవిప్లవం రానిదే, రాజకీయ సామాజిక సాంస్కృతిక సంక్షోభాలు పరిష్కారం కావని మేడూరి వివరించారు. సమావేశంలో షేక్ దరియావలి, కాకి రాజశేఖర్, పెంటేల రాజా, నల్లమోతు రాధాకృష్ణ, చెరుకూరి భారతి, చెరుకూరి భవాని, చెరుకూరి శుభ , జి.పర్వతయ్య, రేజేటి వెంకటేశ్వర్లు, కళ్యాణం చంద్రశేఖర్, ఉద్యమ మిత్రులు పాల్గొని రావిపూడికి ఘన నివాళులర్పించారు. కాకి రాజశేఖర్ వందన సమర్పణ చేశారు.

## పంటల మార్పిడిపై రైతులు మక్కువ చూపాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ప్రతి రైతు పంటల మార్పిడి పట్ల మక్కువ చూపాలని రేపల్లె(ఏడిఏ)సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని పెదపులివర్రు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ)వారి సౌజన్యంతో రైతు-శాస్త్రవేత్తల చర్చా గోష్టి కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి అధ్యక్షతన నిర్వహిం చారు.ఈ కార్యాక్రమాని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడిఏ లక్ష్మి మాట్లాడుతూ రైతు మరియు శాస్త్రవేత్తల మధ్య అనుసంధానానికి వ్యవసాయం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. నాణ్యమైన వ్యవసాయ పద్ధతులను ప్రయోగశాల స్థాయి నుంచి పంట పొలాల వద్దకు తీసుకు వచ్చే దిశగా చేసిన ప్రయత్నమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు.రబీ సీజన్లో ప్రధాన పంట అయిన మొక్క జొన్న యొక్క యాజమాన్య పద్ధతులును రైతులకు వివరించారు.ఈ కార్యక్రమం లో ఏ ఇ ఓ లు లక్ష్మీ ప్రసన్న,అఖిల,విహెచ్ ఏ గోపిరాజు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మద్యం అరికట్టే దిశగా పోలీసుల స్పెషల్ డ్రైవ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనాన్ని అరికట్టే లక్ష్యంతో పోలీసులు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇన్‌చార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ సురేష్ బుధవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు.గిద్దలూరు నుంచి కొత్తపల్లి వెళ్లే మార్గంలో ఉన్న వెంచర్ల పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవిస్తూ, ఖాళీ మద్యం సీసాలు, మద్యం ప్యాకెట్ల కవర్లు, ప్లాస్టిక్ చెత్తను అక్కడికక్కడే పడవేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. అర్బన్ సీఐ సురేష్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల సహకారంతో ఆ ప్రాంతంలో విస్తృతంగా శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడ పేరుకు పోయిన ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, చెత్తను పూర్తిగా తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను అక్కడికక్కడే కాల్చివేసి పరిసర ప్రాంతాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని స్పష్టంగా హెచ్చరించారు. కొందరు ఇష్టారాజ్యంగా ఎక్కడ పడితే అక్కడ మద్యం సేవించి చెత్తను పడవేయడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని తెలిపారు. ఇలాంటి చర్యలు అసాంఘిక కార్యకలాపాలకు దారితీసే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఇమ్మానుయేలు, ఏఎస్సై జిలాని, పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## స్వర్ణ గ్రామంలో పొలం పిలుస్తుంది

కారంచేడు, మేజర్ న్యూస్: కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో ఏఓ నాగరాజు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటల సాగులో మెలకువలను వివరించారు. శనగ పంటలు ఎరుపును గుర్తించి నివారణకు ాూఓశీఇఎర్‌తీశీఎఱఅ 8.3%ం మీఱఅషీశీఓవఎ66.7%w+ ఎకరాకు 400gm, లేదా ాూాఖీ ఎకరాకు 500స్త్రఎ పిచికారి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు అనంతరం రైతులకు తగు సూచనలు చేశారు కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.




## తిరునాళ్లకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని అరవపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి మహాశివరాత్రి తిరునాళ్ళను జయప్రదం చేయాలని రేపల్లె మండల తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరునాళ్ల సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్య లేకుండా దేవాలయాల వద్ద భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మూడు రోజులపాటు గ్రామంలో మద్యం విక్రయాన్ని నిషేధించాలని పారిశుద్ధ్యం మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ కొమ్మూరు సత్యం దేవస్థానం ఈవో అప్పలాచారి పట్టణ ఎస్సై రాజశేఖర్ ఆర్టీసీ డిఎం, ఎంపీడీవో చేబ్రోలు రవిబాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలోని సచివాలయాలకు ప్రింటర్లు పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయితీ మరియు సచివాలయ కార్యలయాలకు ప్రింటర్లు అందించి పంచాయితీ సిబ్బందికి పని భారం తగ్గించాలని ఆలోచనలో భాగంగా బాపట జిల్లా కార్యాలయం నుండి నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వికుమార్ పంపించిన పింటర్లను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు అందజేసిన ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, ఈ కార్యక్రమంలో జిఎస్ డబ్ల్యూ ఎస్ ఎంపీడీవో డి.వి .శివకుమార్, నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, రహీం తుల్లా, సిబ్బంది ఉన్నారు.

## ఎస్సీ హాస్టల్‌ను పరిశీలించిన ఎంపిడివో సురేష్‌బాబు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులోని ఎస్సీ హాస్టల్‌ను బుధవారం సాయంత్రం ఎంపీడీవో డి.సురేష్ బాబు పరిశీలించారు. విద్యార్థులు స్టడీ అవర్‌ను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. హాస్టల్ ప్రాంగణంలో బాత్రూమ్స్, ను పరిశీలన చేశారు. తాగునీటి సమస్య లేనట్టు గుర్తించారు. మెనూ ప్రకారం టమాటా ఎగ్ కర్రీ,తో ఎంపీడీవో సురేష్ బాబు పరిశీలించి వారితో సహ పంక్తి భోజనం చేశారు. పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి కనపరచాలని ఎంపీడీవో సురేష్ బాబు కోరారు. సమస్యలపై విద్యార్థులను ఆయన ప్రశ్నించారు.




## రైతులంతా పంట నమోదు చేయించుకోవాలి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: రైతులంతా తప్పని సరిగా పంట నమోదు చేయించుకోవాలని ఇంకొల్లు మండల వ్యవసాయాధికారిణి ఎన్?.మేరమ్మ కోరారు. ఇంకొల్లు మండలంలోని ఇంకొల్లు -3 రైతు సేవ కేంద్రం, తాడిపర్తివారిపాలెం గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొని రైతులనుద్దేశించి మాట్లాడారు. రైతులందరూ వేసవిలో తప్పని సరిగా మట్టి పరీక్షలు చేయించుకోవాలన్నారు. శనగ మరియు మొక్కజొన్నలలో సాగు పద్ధతులను గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేయించుకోవాలని, ఈ పంట నమోదు కొరకు మొదట ఏ రోజున పంట నమోదు చేస్తారు ఎసఎమ్ఎస్ ద్వారా తెలియజే యడం జరుగుతు ందన్నారు. పొలంలో పంట నమోదు చేసి నారని ఏమైనా పొరపాట్లు ఉంటే గ్రీవెన్స్ పెట్టాలన్నారు. పంట నమోదు సరిగ్గా చేశారని మూడు రకాల ఎస?ఎంఎస్ లు రైతులకి వెళుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మౌన, వనజ రైతులు పాల్గొన్నారు.




## రైతులందరూ పంట నమోదు చేసుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రస్తుతం రబీ 2025-26 కు సంబంధించి పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు తెలిపారు. బుధవారం మండలంలోని గంగడిపాలెం రాజు కాల్వ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం భాగంగా రైతులకు రబి పంట కోసం సూచన సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతులందరూ కూడా ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా పంట నమోదు కార్యక్రమం తెలుసుకోవచ్చని అలాగే పంట నమోదు కార్యక్రమాన్ని సంబంధిత వి ఏ ఏ లతో చేయించుకోవాలని తెలిపారు. ఇప్పుడు మినుము లో రసం పీల్చు పురుగుల నివారణకు కాను అపరాలలో ఇమిడ క్లోప్రిడ్ మందును 250 ఎం.ఎల్ 2000 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని ఎకరానికి అలాగే తెగుళ్ల నివారణకు గాను ప్రొపికోనజోల్ 250 మిల్లీ లీటర్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు ఏం పి ఇ ఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్మీ రిక్రూట్మెంట్ పై అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని 1(A) ఇంజినీరింగ్ కంపెనీ నేషనల్ క్యాడేట్ కార్ప్స్(N C C) ఆధ్వర్యంలో బుధవారం ఆర్మీ రిక్రూట్మెంట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మేజర్ అమర్ దీప్ కుమార్ హాజరై ఆయన మాట్లాడుతూ ఆర్మీ రిక్రూట్మెంట్ పై విద్యార్థులలో అవగాహన పెంపొందించడం తెలియజేస్తూ దేశ నిర్మాణం సామాజిక సంస్కరణలలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. కళాశాల చీ జ జ ఆఫీసర్ లెఫ్టినెంట్ వై నరేంద్రబాబు మాట్లాడుతూ కళాశాలలో 50 మందికి పైగా చీ జ జ క్యాడేట్స్ ఉన్నారని , ఎంతో ఉత్సాహంతో ఆర్మీలో చేరాలని కోరుకుంటున్నారని , దాదాపుగా 250 మంది విద్యార్థులు ఈ అవగాహన సదస్సులో పాల్గొనడం ఎంత ఉత్సాహంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు సెక్రెటరీ మానం నాగేశ్వరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ రమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు. అవగాహన సదస్సు అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ రమాదేవి, మాట్లాడుతూ చెట్లు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ చేయవచ్చని ఇది మన అందరి బాధ్యత అని తెలియజేశారు.

# ఖాజీపాలెంలో ఉచిత పశువైద్య శిబిరాలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పశువుల ఆరోగ్యం పై పాడి రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సహాయ సంచాలకులు పశు సంవర్ధశాఖ ఏరియా పశు వైద్యశాల బాపట్ల డాక్టర్ వి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం పిట్టలవానిపాలెం మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో పశు వైద్య అధికారి డాక్టర్ ఎం వనజ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సహాయ సంచాలకులు పశుసమర్ధకశాఖ డాక్టర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ఉచిత పశు వైద్య శిబిరాలు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 31 వ తారీకు వరకు కొనసాగుతాయని రైతులందరూ వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. పశువుల కోసం గోకుల షెడ్ల నిర్మాణానికి అందుతున్న సబ్సిడీ రుణాలు పశు కిసాన్ క్రెడిట్ కార్డు లు పశువుల ప్రమాద బీమా పథకాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సకాలంలో వైద్యం అందించడం ద్వారా నష్టాలను నివారించవచ్చు అని తెలిపారు. ఈ శిబిరంలో భాగంగా పశు వైద్య బృందం హాజరైన రైతులు 68 మంది మొత్తం పశువుల సంఖ్య 156, సాధారణ చికిత్స చేసిన పశువులు 10, దూడలలో ఏలిక పాముల నివారణ చేసినవి 16, గేదెలలో నట్టల నివారణ చేసిన పశువులు 20, గొర్రెలలో నట్టల నివారణ చేసిన పశువులు 60, గేదెలలో గర్భకోశ వ్యాధుల చికిత్స చేసినవి 20, గొర్రెలలో బొబ్బ వ్యాధి నివారణ టీకాలు 30, ఈ వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్ ఎం వనజాలక్ష్మి పశువైద్యాధికారి పశు వైద్యశాల ఖాజీపాలెం, కాజీ పాలెం గ్రామ సర్పంచ్ కుంటం అనూష ప్రసన్నరాజు, పశు వైద్య సిబ్బంది మరియు పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, వారి హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని గిరిజన ప్రజా సమాఖ్య (జిపిఎస్) జాతీయ అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ నెల 25న బాపట్లలోని చీహాల్ నందు నిర్వహించనున్న గిరిజన ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ సమావేశంను జయప్ర దం చేయాలని బుధవారం ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణంలోని చీహాల్‌లో గిరిజన ప్రజా చైతన్య యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్క రించారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా రాష్ట్రంలోని లక్షలాది గిరిజనులు ఇప్పటికీ కూడు, గూడు, నీడ లేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. .ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రయత్నాలు చేయడం బాధాకరమని, గిరిజన జాతి భవిష్యత్తు, అభ్యున్నతి, జాతీ వెలుగు కోసం ప్రజా చైతన్య యాత్రను ప్రతి గిరిజన ప్రాంతానికి తీసుకెళ్లి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ రాము (NTF), సిహెచ్ హరి (ఎంపీపీ, బాపట్ల), మేకల ప్రసాద్ (ఎన్డీఏ), ఇస్లావత్ హనుమంతు నాయక్, మధుబాబు, కోటేశ్వరరావు, అరవింద్ బాబు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద పోలీస్ ఔట్ పోస్ట్




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల మెయిన్ గేట్ సమీపంలో నూతనంగా పోలీస్ అవుట్ పోస్ట్ బుధవారం ఏర్పాటు చేశారు ఈ పోలీస్ ఔట్ పోస్ట్ ను డి.ఎస్.పి రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై ఔట్ పోస్ట్ ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల వద్ద పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయడం ద్వారా శాంతి భద్రతలు మెరుగుపడతాయని సమాజానికి చీడ పురుగు అయిన డ్రగ్ కల్చర్ కి దూరంగా ఉంటారని, విద్యార్థులు నిర్భయంగా విద్యాభ్యాసం చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు . బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఔట్ పోస్ట్ ఏర్పాటుతో ట్రాఫిక్ నియంత్రణ , అల్లరి నివారణ మరియు అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెరుగుతుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ విద్యాసంస్థల వద్ద అవుట్ పోస్ట్ ఏర్పాటు వలన భద్రతా చర్యలు సమాజానికి సానుకూల సందేశాన్ని ఇస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమమునకు సీఐ శ్రీనివాస రావు, ఎస్ఐ అలేఖ్య, బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ శ్రీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి, ట్రెజరర్ శ్రీ కోట వీర బ్రహ్మయ్య వివిధ విభాగ అధిపతులు , పోలీసు శాఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



కారంచేడు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరా లను పాడి రైతులు సద్వినియోగం చేసు కోవాలని కారంచేడు మండల పశువైద్యా ధికారి డాక్టర్ భాగ్యరాజ్ పేర్కొన్నారు. బుధవారం కారంచేడు మండలం ఆదిపూడి గ్రామంలో పశు ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ పశువైద్య శిబిరం నందు దూడలకు గొర్రెలకు మేకలకు నట్ట నివారణ మందును వేశారు. పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, గర్భకోశ చికిత్సలు రక్త పరీక్ష లు నిర్వహిం చారు. పాడి రైతులు మండలంలోని అన్ని గ్రామాలలో ఈ నెల 31వ తేదీ వరకు జరగ బోయే పశు ఆరోగ్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## దైవభక్తితో పాటు దేశభక్తి ఉండాలి

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యం లో జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం వరకు జరుగుతున్న గణతంత్ర దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా భట్టిప్రోలు లో భారత మాత పూజ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా దేవాలయ ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ భారత మాత పూజలు జరుపుకుంటూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామంలో గ్రామ ధార్మిక సమితి ఆధారంగా భారతమాత పూజలు నిర్వహించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ దైవభక్తి తో పాటు దేశభక్తి కలిగి ఉండాలని.జనవరి 26వ తేదీ భారత దేశ ప్రజలందరూ కూడా దేశభక్తిని నింపుకునే రోజుగా పూర్తి స్వాతంత్రం వచ్చి మన రాజ్యాంగాన్ని మనం అమలుపరచుకున్న రోజుగా గుర్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు,చందలూరి రామకోటేశ్వరరావు చెన్న ఉమామహేశ్వరరావు,వంగర చలమయ్య సిద్ధాంతి, బందారు శ్రీనివాసరావు,తిరువీదుల వెంకటేశ్వరరావు (యూత్),యర్రంశెట్టి కర్ణ శ్రీనివాసరావు,చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యా సంస్థల పరిధిలో సిగరెట్లు అమ్మకం నేరం: సిఐ

బాపట్ల, మేజర్‌న్యూస్: 100 మీటర్ల లోపల స్కూల్ కాలేజీల పక్కన పొగాకు గుట్కా విక్రయించటం చట్టవిరుద్ధం ఈగల్ ఐజిపి ఆకే రవి కృష్ణ బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలమేరకు బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డులో విద్యా సంస్థల సమీపంలో సిగరెట్లు అమ్మకం చేస్తున్న దుకాణాలపై బాపట్ల ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ బాపట్ల పట్టణంలోని విద్యా సంస్థల పరిధిలో నిబంధనలు అతిక్రమించి దుకాణాల్లో సిగరెట్లు, పొగాకు సంబంధిత ఉత్పత్తులు విక్రయించేవారికి జరిమానా, చట్టపరమైన చర్యలు తప్పవని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు తెలిపారు. విద్యాలయాల చుట్టూ 100 గజాల దూరంలో సిగరెట్లు అమ్మకూడదని దుకాణదారులు యజమానులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో దూమపానం చేస్తే జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.విద్యా సంస్థల పరిసరాలలో సిగరెట్లు అమ్ముతున్న దుకాణదారులకు జరిమానా విధించారు.

# జిల్లా పర్యాటకశాఖ అధికారిగా షేక్ అలి అస్గర్

సూర్యప్రతినిధి, బాపట్ల

పర్యాటక అభివృద్ధి పనులు ముమ్మరంగా ముందుకు వెళ్తున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా పర్యాటక శాఖ కార్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. పర్యాటకరంగంగా బాపట్ల జిల్లా అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో జిల్లా పర్యాటకశాఖ అధికారిగా షేక్ అలి అస్గర్ ను ప్రభుత్వం నియమించిందని కలెక్టర్ చెప్పారు. పర్యాటక రంగం అభివృద్ధికి సలహాలు, నిర్ణయాలు, అమలు, పర్యవేక్షణ చేసే అధికార బృందాన్ని బాపట్లలో మరింత బలోపేతం చేశామన్నారు. ఇకనుంచి పర్యాటక ప్రాంతాల అభివృద్ధి మరింత వేగంతో



క్రియాశీలంగా ముందుకు వెళ్తాయని చెప్పారు. పర్యాటకశాఖ కార్యకలాపాలు ప్రారంభమైన నేపథ్యంలో పర్యాటకశాఖ కార్యాలయాన్ని కలెక్టరేట్ లో ప్రారంభించినట్లు తెలిపారు. ఆ శాఖకు అధికారితో పాటు మరో ముగ్గురు ఉద్యోగులను ప్రభుత్వం నియమించిందన్నారు. కార్యాలయానికి అవసరమైన కంప్యూటర్లు, కుర్చీలు, టేబుల్స్, ప్రింటర్లు తదితరమైనవి సమకూర్చామన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పర్యాటకులు, జిల్లాలోని ప్రజలు ఎవరికైనా ఏదైనా సందేహాలు ఉంటే జిల్లా పర్యాటక శాఖ అధికారిని సంప్రదించవచ్చన్నారు. పర్యాటక శాఖ అధికారి ఫోన్ నెంబర్ 63023 79835 ను ప్రభుత్వ కార్యాలయాల పని వేళల్లో కాల్ చేయవచ్చన్నారు. సూర్యలంక, వాడరేవు, పాండురంగాపురం, రామాపురం బీచ్ ల అభివృద్ధితో పర్యాటక రంగం మరింత ప్రాచుర్యంలోకి రానుందన్ని చెప్పారు. ఆయన వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి షేక్ అలి అస్గర్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, సిబ్బంది ఉన్నారు.




## ఈ - నారి, సిఆర్పి లకు శిక్షణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం ఉదయం ఈ - నారి మరియు సి ఆర్ పి ల కు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం ప్రసాద్ మాట్లాడుతూ ఈ - నారి లు వివో పరిధిలో 10 గ్రూప్ లకు ఒక్కరు ఉంటారనీ, ఆ 10 గ్రూప్ వివరాలు గ్రూప్ లకు మీటింగ్ లు పెట్టి ఆ మీటింగ్ లో సభ్యులు కు తెలియ చేయడం జరుగుతుందన్నారు. ఈ - నారి లకు ఒక యాప్ ఇవ్వడం జరుగుతుందని, వర్క్ అంతా యాప్ ద్వారా నిర్ణయిస్తారనీ తెలిపారు. అలాగే వారు చేయవలసిన, చేయకూడని పనులు గురించి వారికి తెలియజేశారు. కార్యక్రమంలో డి ఎం జి భాస్కర్, సీసీలు, వివోఏలు, ఈ - నారి మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదు: సిఐ, ఎస్సై

సూర్యప్రతినిధి, మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని సాయి బాలాజీ థియేటర్ పరిసర ప్రాంతాలలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు సబ్ ఇన్స్పెక్టర్స్ సైదుబాబు తన సిబ్బందితో కలిసి మద్యం సేవించి పరిస రాలను అపరిశుభ్రం చేసిన ప్రదేశాలను పరిశీలించారు. ఆ ప్రాంతంలో గల చెత్తను మునిసిపల్ సిబ్బందితో శుభ్రం చేపించి నిప్పంటించారు. నివాసాల నడుమ బహిరంగంగా మద్యం సేవిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచే స్తున్నట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని ఆ ప్రాంత ప్రజలకు సూచించారు.

## బిల్లులు చెల్లించాలని ఎంపీడీవోకు సర్పంచులు వినతి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాల అభివృద్ధి అభివృద్ధికి చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని కోరుతూ బుధవారం సంతనూతలపాడులో ఎంపీడీవో డి.సురేష్ బాబుకు పలువురు సర్పంచులు వినతి పత్రం అందజేశారు. చేసిన పనులకు బిల్లులు రాకుండా జాప్యం జరుగుచున్నందువల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని వారు ఎంపీడీవోకి విన్నవించారు. తమ కాల పరిమితి దగ్గరికి వచ్చినందు వలన తాము గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు నిధులు చెల్లింప చేసి తమను ఆదుకోవాలని ఎంపీడీవో సురేష్ బాబుకు ఆయా సర్పంచులు ఈ సందర్భంగా కోరారు. ముఖ్యంగా 15 ఆర్థిక సంఘం నిధులు కూడా ఆగిపోయినందువల్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వం, అధికారులు, స్పందించి తాము చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించి తమను ఆదుకోవాలని సర్పంచులు ఎంపీడీవో సురేష్ బాబును కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ. బుడంగుంట విజయ, జడ్పిటిసి. దుంపా రమణమ్మ, మద్దులూరు సర్పంచి ఎం.శైలజా అమర్నాథ్, చిలకపాడు సర్పంచ్ బొలినేని కోమలి మధుసూదన్ రావు, సంతనూతలపాడు, మైనంపాడు, రుద్రవరం, ఏండ్లూర్, వేములపాడు, బొడ్డువారి పాలెం, సర్పంచులు దర్శి నాగమణి, డి.రమణ, ఓ.బలరామిరెడ్డి, ఎస్.పుల్లయ్య, ఇ.విజయలక్ష్మి, టి.వెంకటరెడ్డి, తదితరులు పాల్గొని ఎంపీడీవో సురేష్ బాబుకు ఆయా సమస్యలపై వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.



## టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: జనవరి, 12 శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి యు. వేణుగోపాల్ వేటపాలెం బాలికోన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు 'ప్రతిభా పరీక్ష' నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్ష లో దీక్షిత, మధుమిత, శశాంక్, జస్వంత్‌లు మంచి ప్రతిభ కనబరిచి ప్రథ మ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి 'పట్టభద్రుల సంఘం' తరపున అధ్యక్షులు ప్రత్తి. వెంకట సుబ్బారావు, కరణం. మురళి బుధవారం బహుమతులు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ. సరోజిని తెలియజేశారు. కార్యక్రమంలో టీచర్స్ ఏ. సుజాత, వి. జయంతి పాల్గొన్నారు.



## తీర భద్రతపై కోస్ట్ గార్డ్ బైక్ ర్యాలీ

నిజాంపట్నం, మేజర్ న్యూస్: భారత తీర రక్షణ దళం (ఐసీజీ) 50వ వార్షికోత్సవం (స్వర్ణిమ్ జయంతి) సందర్భంగా తీర ప్రాంత ప్రజల్లో సముద్ర భద్రతపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన బైక్ ర్యాలీ నిజాంపట్నం చేరుకుంది. విశాఖపట్నంలోని కోస్ట్ గార్డ్ కమాండర్ (తూర్పు తీరం) ప్రధాన కార్యాలయం నుంచి జనవరి 19న ప్రారంభమైన ఈ ర్యాలీ, సుమారు 850 కిలోమీటర్ల దూరం ప్రయాణించి జనవరి 23న చెన్నై మెరీనా బీచ్ వద్ద ముగియనుంది.నవరి 20 బుధవారం ఐసిజిఎస్ నిజాంపట్నం స్టేషన్‌కు చేరుకున్న ర్యాలీ సందర్భంగా, ఐసిజిఎస్ నిజాంపట్నం, తీరప్రాంత భద్రతా పోలీసులు నిజాంపట్నం, సూర్యలంక బృందాల సమన్వయంతో నిజాంపట్నం, సూర్యలంక బీచ్‌లలో కమ్యూనిటీ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ (సీఐపీ) నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు డిస్ట్రెస్ అలర్ట్ ట్రాన్స్‌మిటర్లు (డీఏటీ), లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్‌లు వంటి భద్రతా పరికరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వాటి వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన 24 గంటల హెల్ప్‌లైన్ నంబర్ 1554 గురించి వివరించారు.12 మోటార్ సైకిళ్లు, సహాయక వాహనాలతో కొనసాగుతున్న ఈ ర్యాలీ జనవరి 21న నిజాంపట్నం నుంచి చెన్నై దిశగా బయలుదేరింది. మార్గమధ్యంలో కృష్ణపట్నం వద్ద బస చేయనుంది. మార్గంలోని పలు మత్స్యకార గ్రామాల్లో సముద్ర భద్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేశ సముద్ర వారసత్వం, సముద్ర ప్రయోజనాల రక్షణలో భారత తీర రక్షణ దళం కీలక పాత్రను ప్రజలకు తెలియజేయడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

## కాలనీకి నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలి: ముస్లిం పెద్దలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం ఒకటవవార్డు గవర్నమెంట్ హాస్పటల్ వెనుక మసీదు పక్కనే ముస్లిం మైనార్టీ కాలనీ వాసులు త్రాగునీరు కల్పించాలని కోరుతూ అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణను బుధవారం నిజాంపట్నం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. తమ కాలనీలో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని నీటి కుళాయిలు లేక నీటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఆ సమస్య తీర్చాలని ఆయన కోరగా దీనిపై స్పందించిన బొమ్మిడి రామకృష్ణ మీ సమస్యలు మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశాల మేరకు వెంటనే జల్ జీవన్ మిషన్ పథకం క్రింద కాలనీకి నీటి కుళాయిలు ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకుంటాం అని ఆయన హామీ ఇచ్చారు. అలాగే తమ వీధిలో అదనపు విద్యుత్ స్తంభాలు నాలుగు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు తగు చర్యలు చేపడతారని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు బొమ్మిడి రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, నాయకులు ఉన్నారు.




## మహాశివరాత్రి మహోత్సవానికి ఏర్పాట్లపై సమీక్ష

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని త్రిపురాంతకం గ్రామంలో గల శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానం మరియు బాలత్రిపుర సుందరిదేవి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో మహాశివరాత్రి మహోత్సవం ఏర్పాట్లపై నిర్వహించిన అధికారుల సమీక్ష సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా శివరాత్రి వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర ఏర్పాట్లు పకడ్బందీగా అధికారులందరు సమిష్టిగా కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ ఆదర్శ వేదిక సేవలు అభినందనీయం



రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ పట్టణంలో పలు సమస్యల పరిష్కారంలో పట్టణ ఆదర్శ వేదిక సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు అన్నారు మంగళవారం పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో స్థానిక చంద్రమౌళి పార్కు వద్ద ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద యాచకులకు దుప్పట్లను పంపిణీ చేశారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజంలో పేద బడుగు వర్గాల వారి పట్ల జాలి కలిగి తమంత తమ సహకారాలు వారికి కూడా అందించి వారి అవసరాలను తీర్చడం ద్వారా దేవుడు ప్రత్యేక దీవెనలు అందిస్తారని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బివి మోహన్ రావు,సభ్యులు ఎన్.సాయి కృష్ణమాచార్యులు, కె. నటరాజ్, కె.ఆనంద రావు, జి. సాంబశివ రావు, కె. వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## 23న బ్లడ్ డొనేషన్ డ్రైవ్



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఈనెల 23న ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అమరావతి గ్రౌండ్‌లో బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఒక ప్రకటనలో తెలిపారు. రక్త దానం చేయడం వల్ల ఆపద సమయాలలో ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టిన వారు అవుతారని అన్నారు. రక్తదానం చేయదలచుకున్న వారు పేరు రిజిస్ట్రేషన్ కోసం 7382601555, 9000781790 నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై కఠిన చర్యలు: ఎస్ఐ

బల్లికురవ, మేజర్‌న్యూస్: మందు బాబులు ఇష్టం వచ్చినట్లుగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వై.నాగరాజు హెచ్చరించారు. బుధవారం సాయంత్రం కళాశాల మైదానాలు, పలు బహిరంగ ప్రదేశాలను, సిబ్బంది విద్యార్థులతో కలిసి పరిశీలించారు. మద్యం వ్యర్థాలను గుర్తించిన చోట్ల, ఆయా గ్రామ పంచాయతీల సిబ్బంది సహకారంతో వాటిని ఒకచోటకు చేర్చి కాల్చివేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈ విధానం అమలలో ఉంటుందని,బహిరంగ ప్రదేశాలలో ఎవరు మద్యం సేవిస్తున్న పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అంతేకాకుండా గొలుసు దుకాణాలు నిర్వహించే వారి పైన కఠినచర్యలు తప్పవన్నారు. మద్యం మత్తులో తూలుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే జైలులో ఊచలు లెక్కించాల్సిందే అని హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న పల్లెలలో మద్యం మత్తులో చిచ్చు పెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.

## 25న హిందూ సమ్మేళనం సభ విజయవంతం చేయాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 25న హిందూ సమ్మేళనం సభకు విశిష్టఅతిధుల్లో ఒకరైన శ్రీశ్రీశ్రీ చండీశ్వర సర్వాజీ స్వామి వారిని ఆహ్వానించడం జరిగింది అన్నారు. చండీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారి ఆశీర్వాదం తోటి హిందూ సమ్మేళన కార్యక్రమం కరపత్రాలను స్వామివారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన మార్టూరు మండల సమితి అధ్యక్షులు రామాంజనేయులు, అరవపల్లి హరిగోపాల్ కార్యదర్శి జితేంద్ర ట్రెజరర్లు వినయ్ ప్రభు రాజపురోహిత్, సహా అధ్యక్షులు నాగ శంకర్ శాస్త్రి, పర్చూరు కండ సమరసతా సేవ ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ తులసి రాజేష్ పాల్గొని హిందూ సమ్మేళనానికి భక్తులందరూ విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## భవనంపై నుంచి పడిన యువకుడి మృతి



కొరిసపాడు మేజర్‌న్యూస్: మేదరమెట్ల గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ భాష అనే వ్యక్తి మతిస్థిమితం లేక నాలుగు రోజులుగా అతిగా మద్యం సేవిస్తూ తిరుగుతున్నాడు మంగళవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో తన ఇంట్లో తనను ఎవరో చంపాలని తిరుగుతున్నారని పిచ్చి పిచ్చిగా మాట్లాడుతూ కత్తితో గొంతు వద్ద పొడుచుకున్నట్లు భయపడిన తల్లి కరిమున్ యువకుల్ని ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యం అందించే సమయంలో అక్కడినుండి పరిగెత్తుకుంటూ వెళ్లి పోస్ట్ ఆఫీస్ దగ్గర గల మూడంతస్తుల భవనం ఎక్కి ప్రమాదవశాత్తు పడి మరణించినట్లు మృతుని తల్లి కరిమున్ ఇచ్చిన సమాచారం పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# జాతీయ రహదారి భద్రతపై స్పెషల్ డ్రైవ్



పుల్లలచెరువు, మేజర్ న్యూస్: జాతీయ రహదారి 565 మార్గంలోని మల్ల పాలెం జంక్షన్ వద్ద బుధవారం రహదారి భద్రతపై పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడటం ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ప్రతి వాహనదారుడిని ఆపి, రహదారి భద్రతా నియ మాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం, అతి వేగాన్ని నియంత్రించుకోవడం వంటి అంశాల ప్రాధాన్యతను వివరించారు. ఇదే సమయంలో నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్రయాణిస్తున్న వాహనదారులపై అధికారులు కఠినంగా వ్యవహరించారు. సరైన పత్రాలు లేని వారికి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి అక్కడికక్కడే ఈ-చలానాలు విధించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## మహిళా సాధికారతకు ఆర్థిక అక్షరాస్యత అవసరం: ఏపిఎం




పొదిలి, మేజర్‌న్యూస్: మహిళా సంఘాల సభ్యులు తమ ఆర్థిక లావా దేవీల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తద్వారా సామాజిక సమా నత్వం సాధ్యమవుతుందని ఏపీఎం గోపాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వెలుగు - డిఆర్డిఏ కార్యాలయంలో పొదిలి క్లస్టర్ పరిధిలోని ఇ-నారి మరియు సీఆర్‌పీ లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశం తొలుత సామాజిక స్పృహను పెంపొందించే జెండర్ ప్రతిజ్ఞ తో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మన డబ్బులు - మన లెక్కలు అనే నినాదంతో ప్రతి సంఘం తమ పొదుపు మరియు రుణ వివరాలను పారదర్శకంగా ఉంచుకోవాలన్నారు. సంఘ సభ్యులు పొందుతున్న సీఐఎఫ్, ఎస్ఎన్ ఉన్నతి వంటి వివిధ రకాల రుణాల వివరాలను, అలాగే పొదుపు మొత్తాలను అనెక్సర్-2 లో స్పష్టంగా నమోదు చేయాలని శిక్షకులకు సూచించారు. వ్రాసిన ప్రతి వివరాలను ఎప్పటికప్పుడు మొబైల్ బుక్ కీపింగ్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఇందులో వీఓఏలు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజయ్య, దాసు, మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నిషా బేగం, కార్యదర్శి అరుణ, కోశాధికారి సులోచన, అకౌంటెంట్ శ్రీదేవి, పలువురు వీఓఏలు, ఇ-నారి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి చట్టం పాత విధానాన్నే కొనసాగించాలని కరపత్రాల పంపిణీ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాతవిదానాన్ని కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. బుధవారం మండలంలోని కండ్లగుంట గ్రామంలో ఉపాధి హామీచట్టం మార్పుపైన అవగాహన కల్పిస్తూ ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ 2005లో మహాత్మ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని వామపక్షాల ఒత్తిడితో తీసుకువచ్చారు. ఇప్పుడు ఆపదకాన్ని స్పూర్తిని దెబ్బతీసేవిదంగా బిజెపి ప్రభుత్వం పూనుకుందన్నారు. టెంట్లు మెడికల్ కిట్లు ఎత్తివేయడంతో పాటు ఆపదకం పేరు మార్చి జీరాంజీగా నామకరణం చేసిందన్నారు. రాష్ట్రప్రభుత్వాలపై బారం మోపిందని విమర్శించారు. తద్వార పూర్తిగా ఆపదకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగమేనన్నారు తక్షణమే కొత్త ఉపాది హామీ పదకాన్ని రద్దుచేసి మహాత్మగాంధీ జీతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా ,కార్యదర్శి ఎస్‌కె మాబు, మండల కార్యదర్శి టి. శ్రీకాంత్, జిల్లానాయకులు జె. జయంతిబాబు, కంకణాల ఆంజనేయులు, జి. బసవపున్నయ్య, యు వెంకటేశ్వర్లు, కె. శ్రీను, ఇజ్రాయల్, పాలపర్తి బాబు, రాంబాబు, వేణు చావా కోటేశ్వరరావు, అంకమ్మ, ఉబ్బాకోటేశ్వరరావు, సుదాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యపాంపై కఠినచర్యలు: ఎస్ఐ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం చేస్తే కేసులునమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని యస్సై యం.వెంకటేశ్వరనాయక్ అన్నారు. బుధవారం సిఎస్ పురం పరిసర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న పలువురిని పట్టుకుని మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని మందుబాబులతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా యస్సై మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించడం చట్టరీత్యా నేరమని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించి మద్యం సేవిస్తున్న ప్రాంతాన్ని శుభ్రం చేయించి మందుబాటిళ్లు ద్వంసం చేయించి కాల్చారు. ఈ కార్యక్రమంలో యస్సై వెంకటేశ్వరనాయక్ వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రైతులు తమ భూములకు సంభందించి భూసార పరీక్షలు చేయించుకుని ఫలితాల కార్డులు తీసుకోవాలని డిఆర్‌సి వ్యవసాయ అధికారిణి వి.వి.శేషమ్మ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని సిఎస్‌పురం, పెదగోగులపల్లె, రెడ్డిగారికొత్తపల్లె, కంభంపాడు గ్రామాల్లో భూసార పరీక్షల ఫలితాలపై మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబుతో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భూసార పరీక్షల వలన భూమి స్వభావం తెలుసుకుని అందుకు తగిన విధంగా భూమి సారవంతంగా శక్తివంతంగా ఉండటానికి చేపట్టవలసిన చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించి అందుకు వాడవలసిన ఎరువులు సేంద్రీయ ఎరువుల ఉపయోగాలు అదేవిధంగా సమస్యాత్మక భూములను బాగుచేయుట గురించి వివరించారు. అనంతరం పలువురు రైతులకు భూసార పరీక్షల ఫలితాల కార్డులు ఎరువులకు సంభందించిన కరదీపికలు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు వి.వి.శేషమ్మ, పి.మధుబాబు, ఏఇఓ పావలి శ్రీనివాసులు, ఆయా గ్రామాల వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కోటి నిధులు మంజూరు

### రాష్ట్ర మంత్రి స్వామికి అంబేద్కర్‌కాలనీవాసులు కృతజ్ఞతలు



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి అంబెడ్కర్ కాలనీలో నిర్మాణంలో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్‌కి స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి సోషల్ వెల్ఫేర్ నుండి కోటి రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు యస్‌సి, యస్‌టి మానిటరింగ్ సెల్ కమిటీ సభ్యులు యనమద్ని వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి చొరవతో నిధులు మంజూరు చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. అదేవిధంగా కమ్యూనిటీ హాలుకి ఎదురుగా ఉన్నటువంటి షాపింగ్ కాంప్లెక్స్ మరమత్తుల కోరకు మరొక ఇరవై ఐదు లక్షలు మంజూరైనట్లు ఆయన తెలియజేశారు.

## క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మంగళగిరి బైపాస్ రోడ్డులోని బోగి ఎస్టేట్స్‌లో నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివ అనగాని సత్యప్రసాద్, ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు, షాప్ చైర్మన్ రవి నాయుడు తదితరులు ఉన్నారు.



# నూతన వెబ్‌సైట్ ఏర్పాటుకు కృషి : కలెక్టర్ వినోద్‌కుమార్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రభుత్వ కార్యాలయాలు, వైద్యశాలలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కొరకు ప్రత్యేక వెబ్ సైట్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రకటించారు. వివిధ శాఖల జిల్లా అధికారుల సమావేశంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలలో మౌలిక సదుపాయాలకల్పనపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా విరాళాలు ఇవ్వడానికి, వారి కార్యాలయంలో అవసరమైన ఫర్నిచర్ పొందడానికి ఒక వేదికగా ఈ వెబ్ సైట్ నిలుస్తుందని కలెక్టర్ చెప్పారు. అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు ఈ వెబ్ సైట్ లో లాగిన్ అయ్యే అవకాశం కల్పిస్తామన్నారు. తమ కార్యాలయాలలో



ఫర్నిచర్, లేదా కంప్యూటర్లు, లేదా కుర్చీలు, ప్రింటర్లు, వంటివి అవసరమైతే ఆ వెబ్ సైట్ లో నిక్షిప్తం చేయాలన్నారు. అది చూసిన వారెవరైనా సహకరించవచ్చున్నారు. ప్రభుత్వ అధికారులంతా ఇందులో భాగస్వాములయ్యే అవకా శం కల్పిస్తామన్నారు. అధికారులంతా సమిష్టిగా పనిచేయడానికి వేదికగా ఉంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ వైద్యశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు ఈ వెబ్ సైట్ వేదికగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎంతో ప్రయోజనకరమన్నారు. పేద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అంతా మేలు జరుగుతుందన్నారు. వసతి గృహాలలో విద్యార్థులకు ఏదైనా సమస్య వచ్చినా, పుస్తకాలు, నోట్ బుక్స్, దుప్పట్లు, గీజర్, ఫ్యాన్లు, మంచాలు, తదితర వస్తువులేమైన అవసరమైతే ఈ వెబ్ సైట్ లో సంబంధిత అధికారి నమోదు చేస్తారన్నారు. అలానే వైద్యశాలలో దుప్పట్లు, ఫ్యాన్లు, ఫినాయిల్, తదితరమైనవి అవసరమైతే ఇందులో స్పష్టమైన వివరాలతో నిక్షిప్తం చేయవచ్చున్నారు.



## ఎమ్మెల్యే జనార్దన్‌ను కలిసిన టిడిపి నేతలు

కనిగిరి, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ను రాష్ట్ర టీడీపి రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి ,మాజీ ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ డైరెక్టర్ షేక్ బారా ఇమామ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా పుష్ప గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## హమాలీ కార్మికులకు యాజమాన్యం కూలీరేట్లు పెంచాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: హమాలి కార్మికులకు చెల్లిస్తున్న రూ.28 నుండి రూ.50 రూపాయలకు పెంచాలని గత ఆరు నెలలుగా అనేక ఉద్యమాలు ధర్నాలు, నిరసనలు కార్మికులు చేస్తున్న పెడచెవ్వున పెడుతున్న వైఖరికి నిరసనంగా రేపల్లె ఇసుకపల్లి హమాలి కార్మికులు ఇసుకపల్లి గోడౌన్ల వద్దకు వచ్చిన బియ్యం లారీల ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా సంబంధిత యాజమాన్యానికి కార్మికులకు చెల్లించవలసిన కూలి రేట్ల విషయములో తెలియపరుస్తున్నప్పటికిని పెడచెవిన పెడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ ఇదే పద్ధతిని కొనసాగిస్తే కార్మికులు బందుకు సిద్ధం అని శామ్యూల్ హెచ్చరించారు. రేపల్లె, బాపట్ల, వేమూరు వేర్ హౌస్ గోడౌన్ లో పనిచేస్తున్న తమకు 50 రూపాయలు పెంచి ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఇసుకపల్లి ఎం.ఎల్.ఎస్. పాయింట్ హమాలి కార్మికులు మేరుగ వసంతరావు, అమర్తలూరి రవీంద్రబాబు, కొండేటి రామయ్య, అమర్తలూరి చంటిబాబు, సునీల్ చేబ్రోలు, పెనుబాక రత్న బాబు, రత్న కిరణ్, కర్ర రవిబాబు, కర్ర రాజు తదితర హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో సెయింట్ ఆన్స్ జట్టు విజయం



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీకాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంట్రల్ జోన్ మెన్స్ క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తంగా తెలిపారు. ఈ ఇంటర్ కాలేజ్ టోర్నమెం ట్ మరియు యూనివర్సిటీ టీం సెలక్షన్సను జనవరి 19న ప్రారంభించామని కళాశాల ప్రిన్సి పాల్ డా. కె. జగదీష్ బాబు తెలిపారు. మూడు రోజులపాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మూడవ రోజు జరిగిన పోటీలను చీరాల తులసీ హాస్పిటల్‌కు చెందిన డా. తులసీ రామ్ మరియు పూర్వి స్కానింగ్ సెంటర్‌కు చెందిన డా. శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల జట్టు మరియు వి.ఎస్.వై. ఎం. ఇంజినీరింగ్ కాలేజ్, రామచంద్రాపురం జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన వి.ఎస్.వై. ఎం. జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 68 పరుగులకు ఆలౌట్ కాగా, సెయింట్ ఆన్స్ జట్టు 8 వికెట్ల తేడాతో 69 పరుగులు చేసి విజయం సాధించింది. తర్వాత గైట్ ఇంజినీరింగ్ కాలేజ్ లయోలా ఇంజినీరి ంగ్ కాలేజ్ జట్ల మధ్య రెం డో మ్యాచ్ జరుగు తున్నట్లు కళాశాల వ్యా యా మ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి




బాపట్ల,మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన దారులు మరింత అవగాహన పెంచుకోవాలని బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామయ్య రెడ్డి సూచించారు. రహదారి భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయం సమీపంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమవుతుందని, అలాగే అధిక వేగంతో ప్రయాణించడం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల పరిశీలకుడు ఎంవీఐ రంగారావు, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్పెల్‌బీ పోటీల్లో దేశాయిపేట విద్యార్థినికి ద్వితీయ బహుమతి

వేటపాలెం మేజర్ న్యూస్: వేటపాలెం మండలంలోని దేశాయిపేట ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పింజల బిందు గాయత్రి జిల్లాస్థాయి ఇంగ్లీష్ స్పెల్‌బీ పోటీల్లో జూనియర్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు డి. విజయలక్ష్మి బుధవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు, పఠన పటిమ, పదజాలం పెంపొందించేందుకు స్పెల్‌బీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో బిందు గాయత్రి ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించగా, ఇదే పాఠశాలకు చెందిన లేళ్ల నందిని ప్రత్యేక బహుమతి పొందిందని తెలిపారు. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి డి. శ్రీనివాస్ చేతుల మీదుగా మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పయ్యావుల వెంకటేశ్వర్లు, ఏ. మాధురి, కనపర్తి మాల్యాద్రి, కుసుమ కుమారి, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థులు విజేతలను అభినందించారు.



## హాస్టల్ విద్యార్థులకు కూలింగ్ ఫ్రిడ్జ్ బహుకరణ

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రానున్న వేసవి కాలంలో హాస్టల్ విద్యార్థులు త్రాగునీటి కోసం ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో బుధవారం సింగరాయకొండ సబ్ రిజిస్టర్ హాస్టల్ విద్యార్థులకు కూలింగ్ వాటర్ తాగేందుకు ఫ్రిజ్ ను బహుకరించారు. ఈ కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌ను జిల్లా సబ్ రిజిస్టర్ బాల ఆంజనేయులు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ప్రస్తుతం చలిని తట్టుకునేందుకు దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా సబ్ రిజిస్టర్ బాల ఆంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సబ్ రిజిస్టర్ షేక్ జాఫర్, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి చిరంజీవి, సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై కఠిన చర్యలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని సోమ వరప్పాడు గ్రామంలో గుంటి గంగమ్మ గుడికి సమీపంలో బహిరంగ ప్రదేశాలు మద్యం సీసాలు అపరిశుభ్రమైన పరిసరాలు గుర్తించి తూర్పు గంగవరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో తూర్పు గంగవరం గ్రామ పెద్దల సహాయంతో జేసీబీని ఏర్పాటు చేసి, శుభ్రం చేయడం జరిగిందని. ఎస్ఐ ఎస్.మల్లికార్జునరావు తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగించినట్లయితే అటువంటి వారిపై పోలీసు వారు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావు, ప్రజలకు సూచించారు.

## అయ్యప్పస్వామికి అభిషేకం పూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠం నందు బుధవారం హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి బుధవారం ప్రత్యేక పంచామృత అభిషేకం పూజలు నిర్వహించారు. అయ్యప్పకు ఇష్టమైనరోజు బుధవారం సందర్భంగా స్వామివారికి అదేవిధంగా శివలింగానికి అభిషేకం పూజలు నిర్వహించి తదుపరి విశేష అలంకరణ చేసి పూజలుచేసి ప్రసాదాలు అందజేశారు. అనంతరం దాతల సహకారంతో బోజనవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి బుధవారం అయ్యప్పస్వామి పీఠం నందు అన్నదానం విశేష పూజలు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు.



## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన స్వచ్ఛంద సేవా కార్యకర్తలు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణ మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ ను స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజారోగ్య అవగాహన, పారిశుద్ధ్య చర్యలు తదితర అంశాలపై కమిషనర్‌తో చర్చించారు. ప్రజల సంక్షేమానికి తోడ్పడే విధంగా మున్సిపాలిటీ సహకారంతో భవిష్యత్?లో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా చర్చ జరిపినట్లు స్వచ్ఛంద సేవకులు తెలిపారు. ప్రజా సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ పేర్కొంటూ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## బహిరంగ మద్యపానంపై కఠిన చర్యలు

### సిఐ రాజేష్‌కుమార్ హెచ్చరిక



పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. బుధవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కూడా భాగస్వాములయ్యారు. తనిఖీల్లో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వ్యక్తులకు సి.ఐ. రాజేష్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం, వారు మద్యం సేవించిన ప్రాంతాల్లోనే నగర పంచాయతీ కార్మికులతో కలిసి వారితో పారిశుద్ధ్య పనులు చేయించారు. తద్వారా పరిసరాల పరిశుభ్రతపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.ఐ. రాజేష్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసు గస్తీని పెంచడం జరుగుతుందన్నారు. బహిరంగ మద్యపానం వల్ల అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున, నిబంధనలు అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు. బహిరంగ మద్యపానానికి వ్యతిరేకంగా పోలీసులు చేపట్టిన ఈ వినూత్న చర్యను స్థానిక ప్రజలు హర్షిస్తున్నారు.

## రైతులు పంట నమోదు చేయించుకోవాలి




పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బైటమంజులూరు, ముప్పవరం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి బుధవారం సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశాల గురించి రైతులకు వివరించారు. ఈ రబీ కాలంలో సాగుచేసిన అన్ని పంటలు పంట నమోదు కార్యక్రమం జరుగుచున్నదని, రైతులు, కౌలు రైతులు అందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. దీనివల్ల ప్రకృతి వైపరీత్యాలు వలన పంట నష్టము జరిగితే నష్టపరిహారం పొందుటకు, పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకొనుటకు ఉపయోగపడుతున్నారు. పంట సాగు చేసిన ప్రతి రైతు రైతు సేవ కేంద్రం అధికారులు కలిసి వంట నమోదు చేయించుకోవాలన్నారు.. రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి అక్కడ అక్కడ మోము పురుగు ఆశించినదని దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ అనే మందును లీటర్ నీటికి ఒక గ్రామ చొప్పున కలిపి ఇచికారి చేసుకొని పురుగులను నివారించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బైటమంజులూరు సర్పంచి తిరుమల రాజు, శివరాజు, వ్యవసాయ సహాయకులు బిబిజాన్, టి గోపి కిరణ్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు కేజీ బీవీ, ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ బాలుర, బాలికల హాస్టలను వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకో వలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి అవసరమైన చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు జరీనా, అల్తాఫ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీల వద్ద విస్తృత భద్రతా చర్యలు

## డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా





ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యార్థులు భద్రతతో ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలనే లక్ష్యంతో ప్రకాశం జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీల పరిసరాల్లో పోలీసు నిఘాను సమర్థవంతమైన భద్రతా చర్యలు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు. పిసిఆర్, డ్రోన్ కెమెరాల ఇంచార్జి ఇన్స్పెక్టర్ దుర్గప్రసాద్ ఆధ్వర్యంలో స్కూల్, కాలేజీ ప్రారంభం ముగింపు సమయాల్లో పోలీసు బీట్స్‌తో పాటు డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేయటం జరిగింది. విద్యార్థులు స్కూల్స్, కాలేజీలకు వెళ్లే సమయంలో మోటార్ సైకిళ్లు, ఆటోల్లో వేధింపులకు పాల్పడే అకతాయిలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవటం జరిగింది. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి అనుచిత చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్స్, కాలేజీల వద్ద దింపే సమయంలో పరిసర ప్రాంతాలపై కాస్త శ్రద్ధ చూపాలని, ఏవైనా అనుమానంగా అనిపిస్తే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కాలేజీల వద్ద బయట రహదారి కనిపించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిదని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా పరిసరాల్లో జరుగుతున్న అంశాలను సులభంగా గమనించవచ్చని తెలిపారు. స్కూల్స్ లేదా కాలేజీల పరిసరప్రాంతాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. స్కూల్ ప్రారంభా నికి ముందు ఉదయం, సాయంత్రం వేళల్లో ఉపాధ్యాయులు స్కూల్ పరిసరాలను కాస్త గమనిస్తే భద్రత మరింత మెరుగవుతుందని పోలీసులు తెలి పారు. అలాగే స్కూల్స్ లేదా కాలేజీల పరిసరాల్లో ఇబ్బందులు కలిగించే లేదా వేధింపులకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## గానాల రామమూర్తి 131వ జయంతి వేడుకలు



పంగులూరు, మేజర్‌న్యూస్: సమాజంలో విశ్వబ్రాహ్మణులకు సముచిత స్థానం వచ్చేలా కృషి చేసిన మహనీయుడు పండిత్ గానాల రామమూర్తి అని మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పండిత గానాల రామమూర్తి 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. గానాల రామమూర్తి చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం లో ఎమ్మెల్సీగా పనిచేసిన రామమూర్తి విశ్వ బ్రాహ్మ ణులను ఓ.సీ జాబితా నుంచి బీ.సీ జాబితాలోనికి చేర్పించి ఆర్థిక, సామాజిక పురోగతికి ఎంతగానో కృషి చేశారన్నారు. 1917లో అఖిలభారత విశ్వకర్మోద్ధారక సంఘాన్ని స్థాపించి విశ్వబ్రాహ్మణజాతిని జాగృతం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చిలుకూరి కోటయ్య, మేడ సుబ్బారావు, సంఘ గౌరవాధ్యక్షులు టి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళపాడు నాగేంద్రప్రసాద్, సంఘ ఉపాధ్యక్షులు మేదూరి శ్రీహర్ష, పెద్దలు కోటపాటి శ్రీనివాసరావు, మురికిపూడి ఓంకార శర్మ, రావినూతల వీరనాగు, కోటపాట అవినాష్, మురికిపూడి గోపి, మేదూరు జయ వెంకట హేమంత్, మేదూరు ప్రశాంత్ తో పాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## గ్రీన్ అంబాసిడర్‌లకు ట్రై సైకిల్స్, డస్ట్‌బిన్స్ పంపిణీ



పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రీన్ అంబాసిడర్లకు స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా ట్రై సైకిల్స్, డస్ట్ బిన్లను పంపిణీ చేస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే స్వరూప రాణి అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 11గ్రామ పంచాయతీలకు స్వచ్ఛంద కార్పొరేషన్ వారి ద్వారా సరఫరా కాబడిన ట్రై సైకిల్స్, డస్ట్ బిన్స్ లను మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కె.స్వరూపరాణి బుధవారం గ్రీన్ అంబాసిడర్స్ లకు పంపిణీ చేశారు. మండల పరిధిలోని రామకూరు, బైటమంజులూరు, అలవలపాడు, జనకవరం, చందలూరు ముప్పవరం, జాగర్లమూడివారిపాలెం, కొండమూరు, కోటపాడు, టి.కొప్పెరపాడు మరియు టి.తక్కెళ్ళపాడు గ్రామాలోని గ్రీన్ అంబాసిడర్లకు మీకు అందించబడిన ట్రైసైకిల్స్, డస్ట్ బిన్లను ద్వారా గ్రామంలో ఉన్న గ్రామాలలో పారిశుద్ధ్యాన్ని, చెత్తాచెదారాన్ని తీసివేసి గ్రామాలను అందంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె సుమంత్, డిప్యూటీ ఎంపీడీవో (జి.ఎస్.డబ్ల్యూ. ఎస్) పి.శ్రీనివాసులరెడ్డి , పంచాయితీ కార్యదర్శులు మరియు గ్రీన్ అంబాసిడర్స్ పాల్గొన్నారు.



## సిపిఎం కరపత్రాలు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్:మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, ఉపాధిని దెబ్బ కొట్టే కొత్త చట్టం వీబీజీ రామ్ జి పథకం రద్దు చేయాలని సిపిఎం ఇంటింటి ప్రచార ఉద్యమంలో భాగంగా కె.వి పాలెం, దేవరపాలెం గ్రామంలో కరపత్రాలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు పి.వెంకట్రావు మండల కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ 2005లో వామపక్షల మద్దతుతో యూపీఎ ప్రభుత్వం చట్టాన్ని రూపొందించింది గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు ఉపయోగపడే విధంగా రూపొందించారని నేడు మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ఒత్తిడి మేరకు చట్టంలో మార్పులు చేశారని గ్రామాల్లోనే ఉపాధి కూలీలను పట్టణాలకు వలసలు పెంచడానికి చట్టాన్ని చేస్తున్నారని ఇది కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనం కోసం తీసుకొచ్చారు. పాత చట్టాన్ని కొనసాగించాలని, అందరికీ ఉపాధి పనులు 200 రోజులు కల్పించాలని, రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని, బడ్జెట్లో రెండు లక్షల కోట్ల రూపాయల కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బెజవాడ శ్రీను, కె.వి పాలెం ఎంపీటీసీ వేమా అశ్విని, పొత్తూరి సురేష్, కొల్లూరి వెంకటేశ్వర్లు, పి.రామారావు, ఎన్.కృష్ణయ్య, కంకణాల వెంకటేశ్వర్లు, వి వెంకయ్య, డి.సుధాకర్,అక్కయ్య తదితరులు పాల్గొన్నారు

## దళిత యువకుని బలన్మరణం కేసులో నిందితుల అరెస్ట్‌పై నిర్లక్ష్యం తగదు: నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత యువకుడు కందుల ప్రవీణ్ బలవన్మరణం కేసులో నిందితులను అరెస్టు చేయడంలో పోలీసులు మీనవేషాలు లెక్కిస్తున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మండి పడ్డారు. బుధవారం స్థానిక సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రం మాట్లాడారు. ఈ కేసులో ఒంగోలు డిఎస్పి అలసత్వం వహిస్తున్నందున ఈ కేసును కనిగిరి డిఎస్పికి ఇన్వెస్టిగేషన్ అప్పగించవలసినదిగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు జిల్లాఎస్పీ హర్షవర్ధన్ రాజు ను డిమాండ్ చేశాడు ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, పత్రా బంగారం, ఇట్టా కోటేశ్వరరావు, మృతుని తండ్రి కందుల డానియల్ దేవరపల్లి గోపి ఉన్నారు.

